జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఎడ్యూటివర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | గురువారం 12 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 49 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## చమురు, ఎల్‌పీజీ సంక్షోభం లేదు

- ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదు
- డీఎంకేపై మోదీ ఫైర్
- అవినీతి సొమ్ము అంతా ఒకే కుటుంబానికి చేరుతోందని విమర్శ
- తమిళనాడులో ఎన్‌డీఏతోనే మార్పు సాధ్యమని వ్యాఖ్య

# ప్రభుత్వ పథకాలపై ప్రచారం పెంచాలి

ప్రజల్లో అవగాహన కల్పించాలి

13 తేదీన అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు విడుదల

పేదల కోసమే ఈ ప్రభుత్వం

ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేద్దాం

ఈ నెల 23వ తేదీన ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన

6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు




**అమరావతి**

వ్యవసాయానికి మరింత ప్రోత్సాహమిస్తూ ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ సదస్సులో ప్రకటన చేశారు. అధికారుల ఫీల్డ్ విజిట్లపై ప్రత్యేక పోర్టల్ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం పని చేసేది పేదల కోసమే అని సంపన్నుల కోసం కాదని తేల్చి చెప్పారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ విక్రయదారులుగా మారేలా ప్రణాళికలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. పంట కాల్వల పూడికతీత, చెరువుల లింకేజీకి 90 రోజుల యాక్షన్ ప్లాన్?ను సీఎం ప్రకటించారు. అమరావతి సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో రెండు రోజుల పాటు జరిగే 6వ కలెక్టర్ల సదస్సు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగానికి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఐటీ, క్వాంటం, ఏఐ వంటి రంగాల్లో కొత్త టెక్నాలజీలు, ల్యాబులు ఏర్పాటు చేస్తున్న - మిగతా3లో



# రాష్ట్ర పండుగగా మొల్ల జయంతి


ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహణ

విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి**

మొట్టమొదటి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల(మొల్లమాంబ) జయంతిని ఈ నెల 13న రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె వెల్లడించారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ(మొల్ల) - మిగతా3లో



## భారత్‌కు చమురు సప్లైకు ఢోకా లేదు

- కొత్తచోట్ల నుంచి ఎల్ఎన్‌జీ కొనుగోలు: కేంద్రం
- వంటగ్యాస్ సప్లైపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన
- వైవిధ్యభరిత మార్గాల ద్వారా భారత్‌కు ఇప్పటికీ ముడి చమురు సప్లై సురక్షితంగా జరుగుతోందంటూ వెల్లడి


## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది

- కేరళలో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ
- పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోందంటూ వ్యాఖ్య
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



## ఇప్పటి డిబేట్‌ను 1954 నాటి చర్చతో పోలుస్తారా?

- అప్పట్లో విపక్షాల తరఫున నెహ్రూయే టైం అడిగారు
- కేంద్ర మంత్రి రిజిజు వ్యాఖ్యలకు కాంగ్రెస్ కౌంటర్
- 1954లో విపక్షాల కోసం ప్రధాని నెహ్రూయే టైం అడిగారు
- స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పెడితే డిప్యూటీ స్పీకరే సభను నడపాలి



# షిప్పింగ్ కంటైనర్ల కొరతపై ప్రచారం అసత్యం

గల్ఫ్ ఉద్రిక్తతలపై ఆందోళన వద్దు

రొయ్యల రైతులు పానిక్ హార్వెస్టింగ్ చేయొద్దు

వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి**

గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రొయ్యల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం విజయవాడ క్యాంప్ కార్యాలయం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ ఆథారిటీ కో--వైస్ ఛైర్మన్, నాన్--ఆఫీషియల్ కమిటీ సభ్యులు, అక్వాకల్చర్ అడ్వైజరీ కమిటీ సభ్యులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియా లో వచ్చిన వార్తలు, మధ్యప్రాచ్య ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు మన దేశ సముద్ర ఆహార ఎగుమతులపై చూపే ప్రభావం గురించి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మధ్యప్రాచ్య (గల్ఫ్) ప్రాంతంలో - మిగతా3లో



## లోక్‌సభలో విపక్షాలపై అమిత్ షా ఫైర్

- స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం
- లోక్‌సభలో స్పీకర్ అవిశ్వాస తీర్మానంపై చర్చ
- పార్లమెంటరీ రాజకీయాల్లో ఇదో దురదృష్టకరమైన ఘటన
- అమిత్ షా కీలక వ్యాఖ్యలు

# రెండు దశల్లో జనగణన

డిజిటలైజెషన్‌తోపాటు 16 భాషల్లో యాప్

2027 జనగణనలో భాగంగా మే 1 నుంచి 30 తేదీ వరకూ హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సెస్ ప్రక్రియ

ముఖ్యమంత్రికి వివరించిన డైరెక్టర్ జె. నివాస్



**అమరావతి**

2027 జనగణనలో భాగంగా రాష్ట్రంలో ఈ ఏడాది మే 1 తేదీ నుంచి హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సెస్ ప్రక్రియ చేపడుతున్నట్టు ఏపీ సెన్సెస్ ఆపరేషన్స్, సిటిజన్ రిజిస్ట్రేషన్స్ డైరెక్టర్ జె. నివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. ఫ్రక్రియ పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే జరుగుతుందని చెప్పారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. జనగణనపై ప్రధాన అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో జనాభా ఎక్కువ ఉన్నందున ఈ ప్రక్రియ ఒకేసారి పూర్తవడం కష్టమని, అలానే ఒకే సారి జనగణన నిర్వహిస్తే గందరగోళం పరిస్థితులు ఏర్పడే అవకాశాలు - మిగతా3లో

## 'మేము మాట్లాడడానికి లేచినప్పుడల్లా

స్పీకర్ మమ్మల్ని అడ్డుకున్నారు: రాహుల్ గాంధీ

'ప్రధాని మోదీ ఎప్పుడూ రాజీ పడలేదు'

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ కౌంటర్



# ప్రభుత్వ పథకాలపై ప్రచారం పెంచాలి

-మొదటిపేజీ తరువాయి
తరహాలోనే వ్యవసాయానికి మరింత ఊతమిచ్చేలా వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్?లో అంతర్జాతీయ స్థాయి అగ్రికల్చర్ స్కూల్ ఏర్పాటుపై మంత్రి పయ్యావుల కేశవ్ చేసిన ప్రదిపాదనలు బాగున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు కితాబిచ్చారు.
మంగళవారం మధ్యాహ్నం మంత్రులు, అధికారులతో జరిపిన చర్చలపై రాత్రి ఆలోచించాను అంటూ ఆయన ప్రకటన చేశారు. వ్యవసాయ రంగంలో కీలక మార్పులకు నాంది పలికేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త ప్రతిపాదనలు సూచించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేద్దామన్నారు. సాగులో సాంకేతికత, ఆధునిక పద్దతులు, ఆవిష్కరణలు, వ్యవసాయాన్ని లాభసాటి చేసే విషయంలో అత్యున్నత ప్రమాణాలతో అగ్రికల్చర్ స్కూల్ ఏర్పాటు చేద్దామని సూచించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ స్థాయిలో దేశానికి తలమానికంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ తీసువద్దామని అన్నారు.
రాష్ట్రంలో ఇటీవల జరిగిన వివిధ ఘటనలపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వేట్లపాలెం బాణాసంచా పేలుళ్లు, శ్రీకాకుళంలో డయేరియా, రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనల్లో అధికార యంత్రాంగం అలక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిలియనీర్ల కోసం పని చేయడం లేదని, పేదల కోసం పని చేస్తోందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు.
ఉగాది కానుక: 13 తేదీన అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు విడుదల చేస్తున్నామని ప్రకటించారు.అదేవిధంగా ఉగాది కానుకగా 2 లక్షల 50 వేల ఇళ్లకు గృహప్రవేశాలు చేస్తామని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ఇంద్రధనస్సు పేరుతో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. సమావేశానికి మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, కలెక్టర్లు హాజరయ్యారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాలు, స్వచ్ఛాంధ్ర, జీఎస్డీపీ లక్ష్యాలపై చర్చించారు. జిల్లాల్లో విజయవంతమైన కార్యక్రమాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పీపీపీ ప్రాజెక్టులు, ఆర్టీజీఎస్, సుపరిపాలనలో సాంకేతికత, పెట్టుబడులు, వైద్యారోగ్యం, సూపర్ సిక్స్ పథకాలపై సదస్సులో చర్చించారు.
ట్రూ అప్ టూ ట్రూడౌన్: విద్యుత్ రంగంలో ట్రూఅప్ నుంచి ట్రూడౌన్‌కు తీసుకొచ్చినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. విద్యుత్ రంగంలో నూతన సంస్కరణలు అమలు చేసి విజయం సాధించామన్నారు. మైక్రో గ్రిడ్‌ను బలోపేతం చేసి ప్రజలపై భారం తగ్గించాలని అధికారులకు సూచించారు. ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త రావాలని లక్ష్యం పెట్టుకున్నారని, అంతేకాకుండా కొత్త ఆవిష్కరణలకు అన్ని విధాలా సాయం అందించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.
20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్
ఈ ఏడాది లక్ష్యాల కింద 15 పాయింట్లు తీసుకొస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌తో పాటు ఇతర కార్యక్రమాలు అమలు చేశామన్నారు. పారదర్శకతను ప్రాధాన్యతగా తీసుకున్నామని వివరించారు. ఎక్కడా చిన్న తప్పు లేకుండా ముందుకెళ్తున్నామన్నారు. రైతు సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, రైతన్న మీకోసం కార్యక్రమం మరింత ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి చేయాలంటే అనేక అవకాశాలు ఉంటాయన్న సీఎం, ఫర్వాలేదు అనే ఉదాసీనత ఉంటే ముందుకు వెళ్లలేమని అధికారులతో అన్నారు. ఒక్కోసారి మనం తీసుకున్న నిర్ణయాలు దీర్ఘకాలంలో ఫలితాలు ఇస్తాయని వాటిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ వెళ్తే మంచి ఫలితాలు సాధిస్తామన్నారు. 'ఒకప్పుడు విజన్ 2020 పెడితే చాలామంది విమర్శించారు, నా విజన్ సాధ్యమైన తర్వాత ప్రతిఒక్కరూ విజన్ 2047తో ముందుకెళ్తున్నారు. కొత్త ఆలోచనలు పంచుకుందాం, వాటిని సరైన దారిలో అమలు పరుద్దాం. స్పష్టత, సమన్వయం లేకపోతే అనుకున్న ఫలితాలు రావు. అందరం సమష్టిగా పనిచేసి నూతన సంస్కృతికి శ్రీకారం చుట్టాం. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు సంక్షేమం ఇస్తూనే ఉండాలి. ఈ 20 నెలల్లో చాలా అభివృద్ధి సాధించగలిగాం. ఇదే విధానం కొనసాగిస్తూ మరింత శ్రద్ధతో పని చేయాలి.' ఖరీఫ్ సాగు కోసంమే 15 నుంచే సిద్ధమవుదామన్న సీఎం, ప్రతి వ్యవసాయదారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలూ అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమర్థ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని, గడిచిన 2 నెలల్లో 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగాయన్నారు. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయన్నారు. 90 రోజులపాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా కాల్వల పూడికలు, చెరువుల లింకేజ్ వంటి కార్యాచరణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయని వెల్లడించారు.
భూవివాదాలు ఉండవు: వచ్చే ఆర్థిక ఏడాదికి సాగు సీజన్‌ను ముందుకు తీసుకొచ్చేలా ప్రణాళిక సిద్ధం చెయ్యాలన్నారు. వెలుగొండను జులై నాటికి పూర్తిచేసి నీటిని ఇస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టును 2027లో పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ప్రాజెక్టులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయనున్నట్లు వివరించారు. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా తయారు చేస్తామని స్పష్టం చేశారు. వాస్తవాలన్నీ పోర్టల్‌లో పెడితే వివాదాలు తగ్గుతాయని, పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలన్నారు. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయని సీఎం చంద్రబాబు అన్నారు

ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలపై ఆవేదన వ్యక్తం చేసిన సీఎం, బాణసంచా ప్రమాదం, డయేరియా, పాల కల్తీ ఘటనలు తననెంతగానో బాధించాయన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలను సూచించారు. కలెక్టర్లు, కార్యదర్శులు క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని, ప్రజల ప్రాణాలు లెక్కచేయకుండా వ్యవహరిస్తే కఠినంగా ఉంటానన్నారు. నీరు కలుషితం, పాలు కల్తీ అవుతుంటే ఆయా విభాగాలు ఏం చేస్తున్నాయి? బాణసంచా నిబంధనలకు విరుద్ధంగా తయారు చేస్తుంటే ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు.

**క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే:**
కలెక్టర్లు కనీసం 8 రోజులు, సీనియర్ సెక్రటరీలు 4 రోజులపాటు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని సీఎం ఆదేశించారు. సంబంధిత వివరాలను పోర్టల్ తయారుచేసి ఆన్‌లైన్‌లో పెట్టేలా సీఎస్ బాధ్యత తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులను అప్రమత్తం చేయాల్సింది కలెక్టర్లేనని సూచించారు. సంజీవని ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా సమర్థంగా అమలు చేయాలని, 72 లక్షల మందికి వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు స్క్రీనింగ్‌లో తేలిందన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందించాలని, గత పాలకులు చేసిన తప్పు వల్ల జేజేఎం కింద నిధులు కోల్పోయామని తెలియజేశారు.

**ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్టు శంకుస్థాపన:**
పెట్టుబడుల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రాజెక్టులపై కలెక్టర్లు వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టులన్నీ గ్రౌండ్ అయ్యే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని స్పష్టం చేశారు. మార్చి 23వ తేదీన ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్టు శంకుస్థాపన చేయబోతున్నట్లు ప్రకటించారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. 2028 మార్చిలోగా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించామని తెలిపారు. కొప్పర్తి, ఓర్వకల్లు లాంటి ప్రాంతాలు పారిశ్రామిక క్లస్టర్లుగా తయారు కావాలన్నారు. 2047కి 55 లక్షల తలసరి ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధ ప్రభావాలు మనపై కూడా పరోక్షంగా పడుతోందని సీఎం అన్నారు. గుడ్లు, అరటి లాంటి ఉత్పత్తుల ధరలు ఈ కారణంగా పడిపోతున్నాయని చెప్పారు. ప్రత్యామ్నాయ మార్కెట్లకు మన ఉత్పత్తులు చేరుకోవాలని సూచించారు.

# ఎన్డీయేకు జై కొట్టిన జగన్

**విజయవాడ :** జాతీయస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి చర్చకు వచ్చింది. ఆ పార్టీ ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. జాతీయస్థాయిలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో లోక్సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఇండియా కూటమి అంతా ఈ తీర్మానానికి మద్దతు ప్రకటించింది. తృణమూల్ కాంగ్రెస్ సైతం తమ మద్దతు పై ప్రకటన చేసింది. దీనిపై పార్లమెంట్లో చర్చ జరగనుంది. ప్రభుత్వ సమాధానం తర్వాత ఓటింగ్ నిర్వహిస్తారు. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసానికి మద్దతు ఇస్తుందా? వ్యతిరేకిస్తుందా అనేది హాట్ టాపిక్. ఒక విధంగా ఇది ఆ పార్టీకి సంక్లిష్ట సమస్య. అవిశ్వాసానికి మద్దతు ఇస్తే బిజెపి ఆగ్రహానికి గురికాక తప్పదు. ఒకవేళ వ్యతిరేకిస్తే మాత్రం జాతీయస్థాయిలో ఆ పార్టీకి స్నేహితులు అనేవారు కరువు అవుతారు.వైసీపీ నిర్ణయంపై హాట్ డిస్కషన్.. ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి 21 మంది కూటమి ఎమ్మెల్యేలు



ఉన్నారు. వీరంతా ఎన్డీఏ కు మద్దతుగా ఉంటారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. కచ్చితంగా వీరు ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి. పోనీ తెలంగాణలో కెసిఆర్ పార్టీకి ఎంపీలు ఉన్నారా అంటే లేరు. దీంతో ఆ పార్టీకి వచ్చిన ఇబ్బందులు ఏమీ లేవు. 17 మంది ఎంపీలకు గాను చెరి సగం ఎంపీలు కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి పంచుకున్నాయి. ఎంఐఎం కు ఒక్క ఎంపీ ఉన్నారు. అయితే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం ఏంటి అనేది హాట్ టాపిక్.గతంలో ఉపరాష్ట్రపతి త పాటు స్పీకర్ ఎన్నికల సమయంలో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇచ్చింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తాజాగా జగన్మోహన్ రెడ్డి తన పాత కేసుల విషయంలో బెంగళూరు వేదికగా కీలక చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వచ్చాయి. మద్యం కుంభకోణం, వివేకానంద రెడ్డి హత్య కేసు, జగన్ పై ఉన్న పాత కేసులు తెరపైకి వస్తున్న నేపథ్యంలో.. జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా ఎన్డీఏకు మద్దతుగా నిలుస్తారన్న వారే అధికం. పార్టీ ఎంపీలతో ఇప్పటికే సమావేశం నిర్వహించారు జగన్మోహన్ రెడ్డి. సూత్రప్రాయంగా ఎన్డీఏకు మద్దతు ఇచ్చేందుకు ఒక నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఒకవైపు బిజెపి భాగస్వామిగా ఉన్న కూటమికి వ్యతిరేకంగా ఉంటూనే.. తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉన్న ఎన్డీఏకు జగన్మోహన్ రెడ్డి మద్దతు తెలపడం మాత్రం జాతీయస్థాయిలో హాట్ టాపిక్ అవుతోంది. ఇది ఆ పార్టీకి ఇబ్బందికరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# కేడర్‌లో అసంతృప్తి..

**కాకినాడ :** జనసేన పార్టీఆవిర్భావ దినోత్సవం అంటే ఆ పార్టీ కేడర్‌కు ఒక పండగ. అణచివేతను ఎదిరించి, ప్రశ్నించే గొంతుకగా పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో, ఈసారి పిఠాపురం వేదికగా జరిగే వేడుకలు రాజకీయంగా పెను సంచలనం సృష్టిస్తాయని అందరూ భావించారు. కానీ, అనూహ్యంగా పార్టీ అధిష్టానం ఈ వేడుకలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం జనసైనికులను తీవ్రగ్భ్రాంతికి గురిచేసింది.రాష్ట్ర రాజకీయాల్లో జనసేన గ్రాఫ్ పెరుగుతున్న తరుణంలో, ఈ నెల 14న పిఠాపురంలో జరగాల్సిన పార్టీ ఆవిర్భావ సభ రద్దు కావడం చర్చనీయాంశంగా మారింది. స్వయంగా అధినేత పవన్ కల్యాణ్ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఈ సభ పార్టీ బలోపేతానికి ఒక దిక్సూచిలా మారుతుందని కేడర్ ఎంతో ఆశగా ఎదురుచూసింది. కానీ, ప్రస్తుత నిర్ణయం కార్యకర్తల ఉత్సాహంపై నీళ్లు చల్లిందనే చెప్పాలి.పార్టీ అధికారికంగా చెబుతున్న ప్రధాన కారణం సభ్యత్వ నమోదు. ఇప్పటివరకు దాదాపు 8.70 లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు గడువు రేపటితో ముగియాల్సి ఉన్నా, లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ గడువును పొడిగించే ఆలోచనలో అధిష్టానం ఉంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని నిరూపించుకోవాలంటే గణాంకాలు ముఖ్యం కాబట్టి, సభ ఏర్పాట్ల కంటే సభ్యత్వాలపైనే పూర్తి దృష్టి పెట్టాలని పవన్



భావిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే సభ రద్దు వెనుక ఇతర బలమైన కారణాలున్నాయని సమాచారం. సభ్యత్వ నమోదుతో పాటు మరికొన్ని అంశాలు కూడా ఇందుకు దోహదం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. వేలాదిగా తరలివచ్చే కేడర్‌కు ఎండ దెబ్బ తగలకుండా చూడటం అధినేత బాధ్యతగా భావిస్తున్నారు. రాష్ట్రంలో జరిగిన కల్తీ పాలు, బాణాసంచా పేలుడు ఘటనలు పార్టీ వర్గాల్లో కొంత ఆవేదనను నింపాయి. ఇలాంటి సమయంలో భారీ వేడుకలు నిర్వహించడం సబబు కాదని పార్టీ భావించి ఉండవచ్చు. పిఠాపురం పవన్ కల్యాణ్ సొంత నియోజకవర్గం కావడంతో, అక్కడ ఎలాంటి అపశ్రుతులు జరగకూడదని, అత్యంత పకడ్బందీగా మరోసారి పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి.జనసేన పార్టీకి భావోద్వేగాలే బలం. పవన్ కల్యాణ్ పిలుపు కోసం ఎదురుచూసే లక్షలాది మంది యువత, పిఠాపురం వేదికగా ఆయన ఇచ్చే పొలిటికల్ స్పీచ్ కోసం సిద్ధమయ్యారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో ఇలాంటి భారీ బహిరంగ సభలు కార్యకర్తల్లో కొత్త జోష్ నింపుతాయి. ఇప్పుడు సభ రద్దు కావడంతో, క్షేత్రస్థాయిలో కేడర్ డీలా పడిపోయింది. పార్టీ బలోపేతం ముఖ్యమే కానీ కార్యకర్తల ఆత్మీయ కలయిక కూడా అంతే ముఖ్యమనేది సగటు జనసైనికుడి ఆవేదన.నిర్ణయం కఠినంగా ఉన్నా, పార్టీ దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా పవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. సభ రద్దుతో వచ్చిన అసంతృప్తిని పోగొట్టాలంటే, సభ్యత్వ నమోదులో రికార్డు సృష్టించడమే కాకుండా, త్వరలోనే మరో భారీ మేనిఫెస్టో సభ లేదా ప్లీనరీ లాంటి కార్యక్రమాన్ని ప్రకటించాల్సిన అవసరం ఉంది.

## షిప్పింగ్ కంటైనర్ల కొరతపై ప్రచారం అసత్యం

-మొదటిపేజీ తరువాయి
జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా మీడియాలో వచ్చిన వార్తల వల్ల కొంతమంది ఆక్వా రైతుల్లో ఆందోళన నెలకొన్నట్లు తెలిపారు. సముద్ర ఆహార ఎగుమతులపై ప్రభావం ఉంటుందనే భయంతో ముందస్తు లేదా పానిక్ హార్వెస్టింగ్ చేయడం సరికాదని రైతులకు సూచించారు. భారతదేశం నుండి జరిగే మొత్తం సముద్ర ఆహార ఎగుమతుల్లో మధ్యప్రాచ్య దేశాలకు వెళ్లేది కేవలం 3,4 శాతం మాత్రమేనని, అది కూడా ప్రధానంగా హోర్ముజ్ జలసంధి ద్వారా జరుగుతుందని తెలిపారు. ఇతర దేశాలకు యూరోపియన్ యూనియన్, అమెరికా, జపాన్, చైనా వంటి దేశాలకు వెళ్లే సముద్ర ఆహార కంటైనర్లు రెడ్ సీ సూయెజ్ కాలువ మార్గం, కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గం, చైనా సముద్ర మార్గం ద్వారా నిర్బంధం లేకుండా కొనసాగుతున్నాయని చెప్పారు. అందువల్ల ప్రస్తుత పరిస్థితులు భారతదేశ సముద్ర ఆహార ఎగుమతులపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశాలు లేవని స్పష్టం చేశారు. అమెరికా మార్కెట్‌లో డిమాండ్ 2026 మార్చి నెలాఖరుకు మెరుగుపడే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా సీ ఫుడ్ ఎకో?స్ఫ నార్త్ అమెరికా (మార్చి 15--17, 2026, బోస్టన్, అమెరికా) అనంతరం డిమాండ్ పెరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అమెరికా మార్కెట్‌లో సాధారణంగా 50 మరియు 60 కౌంట్ రొయ్యలకు మంచి డిమాండ్ ఉంటుందని, ఇవి ఆంధ్రప్రదేశ్ రైతులు సాధారణంగా ఉత్పత్తి చేసే సైజులు కావున ఆ కౌంట్ వచ్చే వరకు మధ్యస్థ పట్టుబడులు చేయనవసరం లేదన్నారు. భారతీయ రొయ్యలపై అమెరికా విధించే సుమారు 20 శాతం టారిఫ్ ఇతర పోటీ దేశాలపై ఉన్న టారిఫ్‌లతో సమానంగా ఉండటం వల్ల అంతర్జాతీయ సముద్ర ఆహార ఎగుమతి మార్కెట్‌లో భారతదేశ పోటీ సామర్థ్యం కొనసాగుతుందని మంత్రి తెలిపారు.

## రాష్ట్ర పండుగగా మొల్ల జయంతి

-మొదటిపేజీ తరువాయి
తెలుగుజాతి గర్వించదగ్గ రచయిత్రి అని కొనియాడారు. నన్నయ్య ఆదికవి అయితే ఆది కవయిత్రి మొల్ల అని కీర్తించారు. సంస్కతంలోని వాల్మీకి రామాయణాన్ని తెలుగు భాషలోకి అనువదించారన్నారు. మొల్ల రచించిన ఆ రామాయణం మొల్ల రామాయణంగా ప్రఖ్యాతిగాంచిందన్నారు. మొల్ల స్వస్థలం కడప జిల్లా గోపవరం గ్రామవాసి అని తెలిపారు. 16వ శతాబ్దానికి చెందిన మొల్ల సామాన్యమైన కుమ్మరి కుటుంబంలో జన్మించారన్నారు. తెలుగు సాహిత్యానికి మొల్ల చేసిన సేవలు అభినందనీయమన్నారు. మొల్ల రాష్ట్ర స్థాయి జయంతిని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోనూ మొల్ల జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో కూటమి ప్రభుత్వం పేర్కొందన్నారు. మొల్ల జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నెల 13న మొల్లమాంబ రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయి మొల్ల జయంతి కార్యక్రమంలో హాజరుకావాలంటూ రాష్ట్రబీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను రాష్ట్ర కుమ్మరి, శాలివాహన డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ ఆహ్వానించారు. ఈ మేరకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి ఆయన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రెండు దశల్లో జనగణన



-మొదటిపేజీ తరువాయి
ఉన్నాయని, అందుకోసం జనాభా లెక్కల ప్రక్రియను రెండు దశలుగా చేపడుతున్నామని నివాస్ తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా, గృహ గణన (హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సెస్) ప్రక్రియను చేపట్టనున్నట్లు వివరించారు. మే 1నుంచి 30 తేదీ వరకూ ఈ ప్రక్రియను కొనసాగిస్తామన్నారు. అయితే ఈ ప్రక్రియలో భాగంగా ఇళ్లలోని పరిస్థితులు, గృహాల్లోని వివిధ సదుపాయాలను, ఆస్తులకు సంబంధించిన వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు.

**రెండో దశ పూర్తిగా డిజిటలైజేషన్**
రెండో దశలో భాగంగా 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. జనగణనలో భాగంగా సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు, వలసలు, సంతానానికి సంబంధించిన వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు. పూర్తి డిజిటలైజేషన్ విధానంలో తొలిసారి 16వ సెన్సెస్ చేపడుతున్నట్లు అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు.


**ఏప్రిల్ 16 నుంచి స్వీయ గణన వెసులుబాటు**
ఈ ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 16 తేదీ నుంచి 30 తేదీ వరకూ స్వీయ గణన వెసులుబాటు కల్పించినట్టు సెన్సెస్ ఆపరేషన్ డైరెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు. అయితే మొబైల్ అప్లికేషన్లు, ప్రత్యేకించిన వెబ్ పోర్టల్ల ద్వారా ఈ సమాచార సేకరణ జరుగుతుందన్నారు. అలానే ఇంటర్నెట్ కనెక్షన్ లేని ప్రాంతాల్లో ఆఫ్ లైన్ లోనూ సమాచార సేకరణ, జనగణన చేపట్టనున్నట్టు తెలియచేశారు.

**అధికారులే కాదు ప్రజలు కూడా**
ప్రజలే నేరుగా తమ వివరాలను స్వీయ గణన ద్వారా నమోదు చేసేందుకు పబ్లిక్ పోర్టల్?ను ఏర్పాటు చేసినట్టు సీఎంకి వివరించారు. సెన్సెస్ మేనేజ్మెంట్ మోనిటరింగ్ సిస్టమ్ పోర్టల్ ద్వారా నిరంతరం ఈ జనగణన ప్రక్రియను పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ కోసం డిజిటల్ సరిహద్దు మ్యాపింగ్ చేయనున్నట్టు వివరించారు.

**16 భాషల్లో యాప్ అందుబాటులోకి**
వివరాల నమోదు కోసం 16 భాషల్లో హౌస్ లిస్టింగ్ మొబైల్ యాప్ అందుబాటులోకి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని చంద్రబాబుకు తెలియచేశారు. 2027 జనగణన ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు ప్రగతి, వికాస్ అనే మస్కట్ లను వినియోగిస్తున్నట్టు రాష్ట్ర సెన్సెస్ ఆపరేషన్ డైరెక్టర్ జె.నివాస్ ముఖ్యమంత్రికి వివరించారు.

**డిజిటలైజ్‌కు గల కారణాలు**
2027 జనాభా లెక్కల సేకరణ, నమోదుల్లో నాణ్యత, సామర్థ్యం, సమయానుకూలతలను పెంచేందుకు పెద్దఎత్తున డిజిటల్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఈసారి జనాభా లెక్కలను డిజిటల్ మోడ్‌లోనే సేకరించి ఈ ప్రక్రియకు ఆధునిక టెక్ హంగును జోడిస్తున్నారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో కూడిన డిజిటల్ డివైజ్‌లను జనాభా లెక్కలను సేకరించే 32 లక్షల మంది క్షేత్రస్థాయి సిబ్బంది, ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లను నియమించారు. సీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా జనాభా సమాచారం సేకరణ చాలా ఈజీగా జరుగుతుందని, దీనివల్ల ఎంతో టైం ఆదా అవుతుందని ఇంతకు ముందే అధికారులు తెలిపారు. దీనిలో తప్పుల సవరణ కూడా సులభంగా చేయొచ్చని పేర్కొన్నారు. 2027 జనగణన అనేది దేశంలోనే తొలి పూర్తిస్థాయి డిజిటల్ జనగణనగా నిలుస్తుందని అధికారులు వెల్లడించారు.

## జీవితం అంటే...



11 March 2026... బుధవారం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి లోకేష్

1. చిన్న విషయాల్లో ఆనందం వెతుక్కోవడం జీవితం. మనసుకు నచ్చిన పని చేస్తూ గడిపే క్షణాలు జీవితం. మన దగ్గర ఉన్నదానితో సంతోషంగా ఉండడం నిజమైన సంపద. అవసరం లేని ఆశలను తగ్గించుకోవడం జీవితం.

2. మనసు నిండా ప్రేమతో కుటుంబంతో ఉండడం జీవితం. ఇంట్లో కలిసి నవ్వుతూ మాట్లాడే క్షణాలు జీవితం. ఒకరి బాధను మరొకరు అర్థం చేసుకోవడం జీవితం. కుటుంబం తోడుగా ఉంటే అదే నిజమైన ఆనందం.

3. మనకు సహాయం చేసిన వారిని గుర్తు పెట్టుకోవడం జీవితం. కృతజ్ఞతతో ఉండటం మంచి మనసుకు గుర్తు. మనకు తోడుగా ఉన్నవారిని గౌరవించడం జీవితం. చిన్న సహాయాన్ని కూడా మరిచిపోకపోవడం జీవితం.

4. కష్టకాలంలో ధైర్యంగా నిలబడటం జీవితం. అపజయాన్ని పాఠంగా మార్చుకోవడం జీవితం. మళ్లీ ప్రయత్నించే ధైర్యం ఉండటం గొప్ప విషయం. పడిపోయినా లేచి ముందుకు నడవడం జీవితం.

5. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జీవితం. సరైన ఆహారం తినడం శరీరానికి అవసరం. నిత్యం వ్యాయామం చేయడం ఆరోగ్యానికి మంచిది. ఆరోగ్యం ఉంటేనే ఆనందంగా జీవించగలం.

6. మనసుకు శాంతి ఇచ్చే పనులు చేయడం జీవితం. ధ్యానం మరియు ప్రార్థన మనసును ప్రశాంతం చేస్తాయి. ప్రకృతిలో కొంత సమయం గడపడం మంచి అలవాటు. మనసు ప్రశాంతంగా ఉంటే జీవితం అందంగా ఉంటుంది.

7. మంచి మాటలు మాట్లాడటం జీవితం. మాటలతో మనిషి మనసు గెలుచుకోవచ్చు. కఠినమైన మాటలు సంబంధాలను దెబ్బతీస్తాయి. అందుకే మధురమైన మాటలు మాట్లాడాలి.

8. సమయాన్ని విలువైనదిగా భావించడం జీవితం. గడిచిన సమయం తిరిగి రాదు. ప్రతి రోజు ఒక కొత్త అవకాశం. సమయాన్ని సద్వినియోగం చేయాలి.

9. స్నేహితులను కాపాడుకోవడం జీవితం. నిజమైన స్నేహం జీవితానికి బలం. కష్టాల్లో తోడుగా నిలిచే స్నేహితులు అమూల్యం. స్నేహాన్ని గౌరవించడం జీవితం.

10. ఇతరులకు సహాయం చేయడం జీవితం. చిన్న సహాయం కూడా పెద్ద ఆనందం ఇస్తుంది. మన చేతనైనంత మంచిని చేయాలి. మనసులో దయ ఉండాలి.

11. ప్రకృతిని ప్రేమించడం జీవితం. మొక్కలు నాటడం మంచి పని. ప్రకృతి మన ఆరోగ్యానికి ఎంతో అవసరం. ప్రకృతిని కాపాడటం మన బాధ్యత.

12. ఆశలు ఉండాలి కానీ లోభం ఉండకూడదు. అధిక ఆశలు మనసుకు భారమవుతాయి. సంతృప్తి ఉంటే మనసు ప్రశాంతంగా ఉంటుంది. సాధారణ జీవితం నిజమైన ఆనందం ఇస్తుంది.

13. తప్పులను ఒప్పుకోవడం జీవితం. తప్పుల నుండి నేర్చుకోవాలి. అదే మన ఎదుగుదలకు మార్గం. మంచి మనిషిగా మారేందుకు ఇది సహాయపడుతుంది.

14. ఇతరులను గౌరవించడం జీవితం. ప్రతి మనిషి విలువైనవాడు. గౌరవం ఇచ్చినప్పుడు గౌరవం వస్తుంది. సంబంధాలు బలపడతాయి.

15. చివరికి సంతోషంగా ఉండటం జీవితం. చిన్న చిన్న క్షణాలను ఆస్వాదించాలి. మనసు నిండా ఆనందం ఉండాలి. అదే నిజమైన జీవితం.

## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు ఎమ్మెల్యే శిరీష దేవి ఆర్థిక సహాయం

### -బ్రెయిన్ స్ట్రోక్ బాధితుడి కుటుంబానికి రూ.10 వేల సాయం.




**కూనవరం ప్రజాజ్యోతి మార్చి 11 :**మండలం కాచవరం గ్రా మానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొత్తపల్లి వెంకట్రావు బ్రెయిన్ స్ట్రోక్‌తో తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే ఆయన కుటుంబం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్పర్సన్ మిరియాల శిరీష దేవి స్పందించి బాధిత కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాచవరం గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి బొల్లి హరీష్, వార్డ్ సభ్యులు బొడ్డు శిరీష, కొత్తపల్లి ప్రమీల, మండల తెలుగుయువత అధ్యక్షులు చింతం సాయికిరణ్, మాజీ సొసైటీ డైరెక్టర్ కొక్కిరిని ఆదినారాయణ, అసెంబ్లీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్లగొర్ల రాజు, తెలుగుయువత నాయకులు గడేసుల వినోద్, బొడ్డు సంపత్, సీనియర్ నాయకులు గడేసుల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చెర్లోపల్లె గ్రామంలో ఘనంగా ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఆహ్వానం




**బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి = 11 :** నంద్యాల జిల్లా, అవుకు మండలం చెర్లోపల్లె గ్రామంలో శ్రీ గణపతి, ఉమా భోగ మల్లేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత స్వామి, నవగ్రహాలు మరియు ధ్వజ స్థంభాల ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు లిమార్చి 31, 2026 నుండి ఏప్రిల్ 2, 2026 వరకు మూడు రోజుల పాటు వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా టి.డి.పి సీనియర్ నాయకులు ×.ఎ పక్కి రెడ్డి గారు మరియు అవుకు మండల టి.డి.పి అధ్యక్షుడు ×. ఉగ్ర సేనా రెడ్డి రెడ్డి గారి ఆధ్వర్యంలో చెర్లోపల్లె గ్రామ పెద్దలు కలిసిణూచీజు ణ.ూ్రా శ్రీనివాసులు సర్, మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.

## వైయస్సార్సీపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి = 11 :** రేపు అనగా 12- 03-26 వ తేదీ గురువారం ఉదయం 8-30 గంటలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు స్వగృహం నందు వైయస్సార్సీపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున ప్రింటు మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అందరూ తప్పక హాజరు కాగలరని కోరుచున్నాము. ఇట్లు మీ సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ ప్రచార కార్యదర్శి బనగానపల్లె.

## పెద్దమ్మ జాతరకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె (ప్రతినిది ) ప్రజా జ్యోతి మార్చి = 11 :** బనగానపల్లె నియోజకవర్గంలోనిటంగుటూరు గ్రామంలో పెద్దమ్మ జాతరకు హాజరు అయి అమ్మవారిని దర్శించుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు సతీమణి కాటసాని జయమ్మ గారు,నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి గారు, అవుకు మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గారు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారికి పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికిన టంగుటూరు గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు.....వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు పిలుపు మేరకు వారి స్వగృహాలకు వెళ్లి వారిచ్చిన విందును స్వీకరించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు శివారెడ్డి, ఎంపిటిసి యన్నం మహానందిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు కానాల నాగేశ్వర్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ గాలి హనుమంతు రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు వంగాల సురేష్ కుమార్ రెడ్డి, బీరం సురేష్ రెడ్డి,దండే సుబ్బలక్ష్మిరెడ్డి, భీమిరెడ్డి జనార్ధన్ రెడ్డి,గోపాల్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కౌలు రైతులను గుర్తించి పెట్టుబడి సాయం అందించి ఆదుకోండి

### ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి



**రాయచోటి మార్చి 11 ప్రజా జ్యోతి :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించి పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న కౌలు రైతులను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కౌలు రైతులను గుర్తించడంలో తగిన శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే వ్యవసాయ,ఉద్యానవన బ్యాంకింగ్ పథకాలన్నీ కూడా భూ యజమానులకు అనుకూలంగానే ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న కౌలు రైతుల పట్ల రాజకీయ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారే తప్ప,కౌలు రైతుల రక్షణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు భూ యజమానుల ప్రయోజనాలే తప్ప,కౌలు రైతుల కష్టాలు కనపడడం లేదన్నారు. కేంద్ర-ప్రభుత్వాలు కలిసి మూడో దఫాలో ఇచ్చే పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకాల కింద అందించే పెట్టుబడి సాయం కౌలు రైతులకు కూడా అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## బాలికల ఆరోగ్య రక్షణకు ముందస్తు టీకా కార్యక్రమం




**కూనవరం, మార్చి 11 (ప్రజా జ్యోతి)** :పోలవరం జిల్లా కూనవరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బాలికల ఆరోగ్య రక్షణ కోసం గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ టీకా, హెచ్.పి.వి (హ్యూమన్ పాపిల్లోమావైరస్) కార్యక్రమం నిర్వహించారు. 14 సంవత్సరాల లోపు బాలికలకు భవిష్యత్తులో గర్భాశయ ముఖ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ టీకాను అందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్. రవి చురుకుగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు ఈ టీకా ప్రాముఖ్యతను వివరించి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా టీకా వేయించుకోవాలని సూచించారు. బాలికల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబం బాధ్యత అని, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే గ్రామంలోని అర్హులైన ప్రతి బాలికకు టీకా అందేలా తాను ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాజీవ్, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్, ఆరోగ్య సహాయకుడు వెంకటేష్, నర్సులు, ఆశా కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చెలికాని ఉమా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 14 సంవత్సరాల లోపు బాలికలందరూ ఈ టీకా తీసుకుని క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుండి రక్షణ పొందాలని గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్. రవి కోరారు.

## ప్రజా దర్బార్ ప్రత్యక్ష పరిష్కారాల వేదిక.

ప్రజలు పార్టీఅధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారం

గ్రామ సమస్యలు - ఇంటి సమస్యల గుర్తింపు పరిశీలన పర్యవేక్షణ పరిష్కారం.

గుర్తించిన సమస్యలలో 80 శాతం అక్కడే పరిష్కారం

రెవెన్యూ సమస్యలకు ఎమ్మార్వో సమక్షంలో పరిష్కారం

పశు వైద్య ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా పాడి రైతులకు వైద్యుడి నియమిత

విద్యుత్ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ కేటాయింపు

ఎంపిడిఓ ఆధ్వర్యంలో త్రాగునీరు, వీధిలైట్లు, డ్రైనేజ్ సమస్యల పరిష్కారం

సమస్యల పరిష్కారానికి జగన్ రాజు చూపుతున్న చొరవ పట్ల ప్రజల హర్షాతిరేకం




**వీరబల్లి మార్చి 11 ప్రజా జ్యోతి :** ప్రజల సమస్యలను తీర్చటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రాజంపేట ఇంచార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో వీరబల్లి మండలం, ఓదివీడు గ్రామంలో నిర్వహించారు. ప్రజలు, పార్టీ , అధికారులు సమన్వయంతో జగన్ రాజు గారి బృందం గుర్తించిన సమస్యలను 80 శాతం తీర్చడం జరిగింది. అక్కడికక్కడే పశు వైద్య ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఒక పశు వైద్యుడిని నియమింప చేశారు. అప్పటికప్పుడు పరిష్కారం కానీ వాటిని కొంత కాలవ్యవధితో పర్యవేక్షించి త్వరితగతిన పరిష్కారం చూపవలసిందిగా అధికారులను ఆదేశించారు. విద్యుత్ సంబంధిత సమస్యలను వీలైనంత త్వరగా తీర్చాలని ఏఈ కి తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి కొరకు కొత్తగా బోర్లు వేయడం, సిసి రోడ్లు వేయడం, మురికి కాలువల నిర్మాణం చేపట్టడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు విరివిగా చేపడుతున్నట్టు తెలియచేసారు. ప్రజా దర్బార్ ద్వారా సమస్యల పరిష్కారం త్వరితగతిన జరుగుతున్న విధానం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీ కార్గో ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




అర్టీసీ కార్గో సేవలను విస్తృతం చేయాలి

ప్రజలకు నాణ్యమైన సేవలందించాలి.

ఆర్టిసి బస్టాండ్ నందు డి ఎం మహేశ్వర రెడ్డి కార్గో నిర్వాహకుడు శివప్ప నాయుడు తో కలిసి కార్గో సెంటర్ ను ప్రారంభించిన

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రాయచోటి మార్చి 11 ప్రజా జ్యోతి :** కార్గోతో ఆర్టీసీకి అధిక ఆదాయం వస్తుందని,కార్గో సేవలను విస్తృతం చేస్తూ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని నిర్వాహకుడు శివప్ప నాయుడుకు సూచించారు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరులు రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి రాయచోటి బస్టాండ్ నందు డి ఎం మహేశ్వర్ రెడ్డి సిబ్బందితో కలిసి కార్గో సేవలను డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. వారికి నిర్వాహకులు,ఆర్టీసీ అధికారులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించారు.. ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సౌకర్యాన్ని కల్పించడంతో పాటు ప్రజలకు తక్కువ వ్యయంతో కార్గో ద్వారా ఇతర రాష్ట్రాలకు కూడా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ మౌలిక వసతుల కల్పనకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో కృషి చేస్తామని వారు తెలిపారు. వారి వెంట టిడిపి మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశలు ఆశయాలు ఆశీర్వాదాల తోప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**మహానేత వైఎస్ఆర్ మార్గం జగన్ నాయకత్వం లో 16వ వసంతంలోకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రయాణం**

**పార్టీకి కష్టనష్టాలలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు**

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గడికోట శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి మార్చి 11 ప్రజా జ్యోతి :** ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ,పేదల కన్నీళ్లు తుడిచే సంకల్పంతో ఏర్పడిన పార్టీ, సామాన్యుడి జీవితంలో వెలుగులు నింపే లక్ష్యంతో ముందుకు వచ్చిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి అకాల మరణంతో కోట్లాది మంది పేదలు తమకు అండగా నిలిచే నాయకుడిని కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. ఆ సమయంలో ప్రజల ఆశయాలు ఆగిపోకూడదని, పేదల భవిష్యత్తు చీకటిలో మునిగిపోకూడదని సంకల్పించిన నాయకుడు వైఎస్ జగన్ గారన్నారు. జగన్ రాజకీయ ప్రస్థానంలో అనేక కుట్రలు, కష్టాలు, అన్యాయాలు ఎదురయ్యాయని, అయినప్పటికీ ఆయన ఎక్కడా వెనక్కి తగ్గలేదన్నారు. ప్రజల కోసం చేసిన ఆ నిరంతర పోరాటమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది అయిందన్నారు.ఆ పోరాటానికి ప్రజలు ఇచ్చిన తీర్పుతో 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. జగన్ గారి పాలన కేవలం పరిపాలన మాత్రమే కాకుండా పేదల జీవితాలను మార్చిన సంక్షేమ విప్లవమని అన్నారు.రైతులకు అండగా నిలిచిన పాలనవిద్యార్థులకు భవిష్యత్తు ఇచ్చిన పాలన మహిళలకు గౌరవం తీసుకొచ్చిన పాలన పేదల ఇళ్లలో వెలుగు నింపిన పాలనగా జగన్ ప్రభుత్వం నిలిచిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో దాదాపు 99 శాతం అమలు చేసి మాట నిలబెట్టుకున్న నాయకుడు జగన్ గారేనని తెలిపారు. స్వాతంత్ర్యం తర్వాత పేదల కోసం ఇంత విస్తృతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు. గ్రామ,వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థలు ప్రభుత్వాన్ని ప్రజల గడప వద్దకు తీసుకువచ్చిన గొప్ప పరిపాలనా విప్లవమని ఆయన అన్నారు.మార్చి 12న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు, ప్రతి అభిమానికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నిజమైన బలం కార్యకర్తలు, నాయకులు, ప్రజలేనని అన్నారు. వారి చెమట, వారి త్యాగం, వారి నమ్మకమే ఈ పార్టీని ఈ స్థాయికి తీసుకువచ్చిందన్నారు.ప్రజల కోసం పేదల హక్కుల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఎప్పటికీ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.జై వైఎస్ఆర్!జై జగన్!జై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంటూ శ్రీకాంత్ రెడ్డి నినదించారు.

# సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్ ఆధ్వర్యంలో భారీ ఉచిత వైద్య, రక్తదాన శిబిరం

**పౌర సేవా కార్యక్రమాల్లో భాగంగా గిరిజనులకు నిత్యావసర వస్తువుల పంపిణీ**




**ఎటపాక, మార్చి 11 (ప్రజాజ్యోతి):** కేంద్ర రిజర్వ్ పోలీస్ బలగాలు (సిఆర్పిఎఫ్) 212 ఆధ్వర్యంలో బుధవారం ఎటపాక మండల కేంద్రంలో గల ప్రధాన కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పైడేగూడెం గ్రామంలో పౌర సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. బెటాలియన్ కమాండెంట్ శ్రీ దీపక్ శ్రీవాస్తవ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో ముఖ్య వైద్య అధికారి డాక్టర్ సుమిత్ సైగల్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గోపాల్ పాల్గొని జవాన్లకు, వారి కుటుంబ సభ్యులకు మరియు స్థానిక పౌరులకు ఉచితంగా రక్తపోటు, చక్కెర వ్యాధి మరియు బరువు తనిఖీలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన జీవనశైలి, పరిశుభ్రమైన ఆహారపు అలవాట్ల ద్వారా వ్యాధులను దూరం చేసుకోవచ్చని అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం ప్రాముఖ్యతను కమాండెంట్ వివరించారు. ఒకరి ప్రాణాన్ని కాపాడేందుకు రక్తదానం ఎంతో మేలు చేస్తుందని ఆయన పిలుపునివ్వగా, సుమారు 37 మంది అధికారులు మరియు జవాన్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. గిరిజన గ్రామాల్లో సేవా కార్యక్రమాలు: ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పైడేగూడెం గ్రామంలో జరిగిన పౌర సేవా కార్యక్రమంలో భాగంగా 212 బెటాలియన్ సి-కంపెనీ అధికారులు నిరుపేద గ్రామస్తులకు దుప్పట్లు, స్టీల్ పాత్రలు, గొడ్డళ్లు, పారలు, చీరలు, చెప్పులు మరియు దోమతెరలను పంపిణీ చేశారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, యూనిఫాంలు, స్టేషనరీ అందజేశారు. గ్రామంలో వెలుగుల కోసం సోలార్ దీపాలను, క్రీడాకారుల కోసం క్రికెట్ మరియు ఫుట్‌బాల్ కిట్లను అందజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో సెకండ్-ఇన్-కమాండ్ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ అజయ్ ప్రతాప్ సింగ్, ఇతర ఉన్నతాధికారులు మరియు జవాన్లు పాల్గొన్నారు. తమ సంక్షేమం కోరి ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన సిఆర్పిఎఫ్ బలగాలకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:** లైన్ కు అడ్డుగా ఉన్న చెట్లు కొమ్మలు తొలగిశీచుటకు , కండక్టర్ రీప్లేసింగ్ , ఇతర మరమత్తులు చేయుటకు లోలుగు సబ్ స్టేషన్ పరిది లో రేపు శుక్రవారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ తెలిపారు. లోలుగు ఇండస్ట్రియల్ ఫీడర్ , నందివాడ ఫీడర్ ,బాణం ఫీడర్స్ లో గల లోలుగు ఇండస్ట్రియల్స్, బురిడీ కంచరం, నందివాడ, నరసాపురం అగ్రహారం, భగవాన్ దాస్ పేట, కేశవదాస్ పురం , రెడ్డిపేట, దల్లిపేట, తానేం, బాణం, భాపిరాజుపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నము 4 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఆయా గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు. వీటితో పాటు లోలుగు ,నర్సాపురం అగ్రహారం ,బాణెం ,తానేం గ్రామాల వ్యవసాయ రైతులు సర్వే తోటలను విద్యుత్ లైన్ కింద వేయడం వలన సర్వే తోటలు పెరిగి లైన్ కి తగిలి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. కాబట్టి లైన్ కింద ఉన్న సర్వే తోటలను తొలగించడం జరుగుతుందని ,ఈ విషయానికి సహకరించాలని తెలియజేశారు.

## పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**కార్యదర్శి ఎం సుభద్ర**



**తాళ్లపూడి, మార్చి 11, ప్రజాజ్యోతి న్యూస్ :** రోజురోజుకి పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతలు దృష్టిలో ఉంచుకుని తాళ్లపూడి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి ఎం.సుభద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సలహా మేరకు చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.రాబోయే రోజుల్లో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులకు, బాటసారులకు, ప్రయాణికులకు ,వడగాల్పుల నుండి ఈ చలివేంద్రం ఉపశమనం కలిగిస్తుందన్నారు.ప్రతిరోజు త్రాగునీటిని అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు

## హెచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయండి

**వైద్యాధికారులను ఆదేశించిన డిఎంహెచ్ఓ**

**మండలంలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించిన డిఎంహెచ్ఓ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ**



**హోళగుంద, మార్చ్ 11, ప్రజా జ్యోతి న్యూస్ –** మహిళల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన హెచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని డి ఎం హెచ్ ఓ ఎల్.భాస్కర్, డిప్యూటీ డిఎం హెచ్ఓ సత్యవతి మండల వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం హోళగుంద ప్రాథమిక వైద్య కేంద్రంతోపాటు, మండల పరిధిలోని గజ్జహల్లి ప్రాథమిక వైద్య కేంద్రాన్ని పర్యవేక్షించి వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నివారించడానికి దేశవ్యాప్తంగా ప్రభుత్వం హ్యూమన్ పాపిలోమా వైరస్ – హెచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రక్రియను చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14 సంవత్సరాలు పూర్తయిన బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని పేర్కొన్నారు. ఈ టీకా 4 పరకాల గర్భాశయ క్యాన్సర్లను నివారిస్తుందని తెలిపారు. ఒక డోసు వ్యాక్సిన్ అందించడం వల్ల బాలికలకు సంబంధిత వైరస్ల నుంచి దీర్ఘకాల రక్షణ లభిస్తుందని అన్నారు.అనంతరం హెచ్ పి వి వ్యాక్సినేషన్ పై బాలికలకు, ప్రజలకు అవగాహన కల్పించారు.హోళగుంద,గజ్జహల్లి ప్రాథమిక వైద్య కేంద్రాల పరిధిలో ఇప్పటివరకు 32 మంది బాలికలకు వ్యాక్సిన్లు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోళగుంద పిహెచ్సి వైద్యులు బిందు మాధవి, గజ్జహల్లి పీహెచ్సీ వైద్యులు న్యూటన్, స్టాఫ్ నర్స్ రత్నమ్మ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీ ఉద్యోగ నియామకాల చట్టం రూపకల్పనకు కృషి చేయాలి

**రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జి రెడ్డికి ఏటిఏ బృందం వినతి**



**ఎటపాక, మార్చి 11 (ప్రజాజ్యోతి):** ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగాలు స్థానిక గిరిజనులకు కల్పించే విధంగా ప్రత్యేకంగా ఏజెన్సీ ఉద్యోగ నియామకాల చట్టం రూపకల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జి రెడ్డిని ఏటిఏ నాయకులు కోరారు. పోలవరం జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఎటపాక మండలానికి వచ్చిన చైర్మన్ చోళ్ళ బొజ్జి రెడ్డిని ఏటిఏ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కణితి శేఖర్ ఆధ్వర్యంలో ఏటిఏ ఎటపాక బృందం ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ సమస్యలపై వినతిపత్రాన్ని ఆయనకు అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిఫ్త్ షెడ్యూల్ నిబంధనలకు అనుగుణంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు స్థానిక గిరిజనులకు చెందేలా చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మెగా డీఎస్సీ--2025 ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో నియమితులైన గిరిజనేతర ఉపాధ్యాయులను మైదాన ప్రాంతాలకు బదిలీ చేయించేలా ప్రభుత్వ పెద్దలతో చర్చించి, స్థానిక నిరుద్యోగ గిరిజనులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ప్రతి పాఠశాలలో ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలని కూడా వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కణితి రామకృష్ణ, జిల్లా నాయకులు మానే ప్రవీణ్, మండల గౌరవ అధ్యక్షుడు సోడె దారోగి, మండల అధ్యక్షుడు కాక రాజు, ప్రధాన కార్యదర్శి అపక నాగేశ్వరరావు, పండ కిరణ్, పోడియం రాకేష్, మడకం రాంబాబు, పాయల తులసి, గొంది లక్ష్మి, పి. పుల్లమ్మ, కుర్సం కవిత, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## చలువ పందిర్లు ఏర్పాటు చేయండి దొర్నిపాడు

**దొర్నిపాడు ప్రజా జ్యోతిమార్చి = 11( టి.అఖిల్ రిపోర్టర్ ) :** గత కొద్ది రోజులుగా భానుడు భగభగ మంటూ నిప్పులు చెరుగుతున్నాడు గత ఏడాది కంటే ఈ ఏడాది ఫిబ్రవరి నుండే ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయికి చేరుతున్న నట్లు తెలుస్తుంది దొర్నిపాడులో మిరప పత్తి మినుము తదితర పంటలకు వ్యవసాయ కూలీలు ఎక్కువగా వస్తూ ఉంటారు కాబట్టి మండలంలో ప్రధాన కూడల దగ్గర చల్లవ పందిర్లు ఏర్పాటు చేయండి మహాప్రభువు అంటూ ఆయా గ్రామాల చెందిన ప్రజలు అధికారులను కోరుతున్నారు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు వృద్ధులు వికలాంగులు ఆరోగ్యరీత్యా వైద్యశాలలకు అలాగే వ్యవసాయ పనులకు సంబంధించిన రైతులు వ్యాపార స్తులు మండలానికి వస్తూ ఉంటారు అందువలన ప్రధాన కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్థి తీర్చి వడదెబ్బ భారిన పడకుండా కాపాడాలని అధికారులను వేడుకొనుచున్నారు

## ఆడ పిల్లల భద్రత....మనందరి భాద్యత

**ఎల్లార్తి గ్రామంలో బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన ర్యాలీ**




**హొళగుంద, మార్చ్ 11, ప్రజా జ్యోతి న్యూస్ –** హొళగుంద మండల పరిధిలో ఎల్లార్తి గ్రామంలో ఎం వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నియంత్రణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హొళగుంద ఎస్సై దిలీప్ దిలీప్ కుమార్ గురజాల పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం – 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు,అబ్బాయిలకు 21 సంవత్సరాల వయసు పూర్తి కాకుండా పెళ్లి చేయడం నేరమని అన్నారు.చట్టాన్ని అతిక్రమించి బాల్య వివాహాలను ప్రోత్సహిశీచిన తల్లిదండ్రులతో పాటు నిర్వహకులు కూడా శిక్షార్హులు అని తెలియజేశారు. సమాజంలో బాల్య వివాహాలు కారణంగా చిన్న వయసులోనే కుటుంబం భాద్యతలు తెలియకపోవడం వల్ల చాలా సందర్భాల్లో విడాకులు జరుగుతున్నాయి అని తెలిపారు. చిన్న వయసులోనే గర్భధరణాలు ఎక్కువగా జరగడం, చిన్న వయసులో మాతృ మరణాలు అధికమవడం,శిశు మరణాలు సంఖ్య పెరగడం మరియు అంగవైకల్యంతో పిల్లలు పుట్టే అవకాశాలు ఉండటం వంటి సమస్యలు ఎదురువుతాయని తెలిపారు. అదేవిధంగా శారీరక, మానసిక సమస్యలకు కూడా ఇది ఒక కారణమవుతుందని వివరిశీచారు.ఈ కార్యక్రమంలో ఎంవి ఫౌండేషన్ మండల కో -ఆర్డినేటర్ సేవా నాయక్,క్లస్టర్ ఆర్గనైజర్లు భారతి, శేఖన్న,మల్లేశ్వరి,విజయ్, ఎల్లార్తి ఉన్నత పాఠశాల హెచ్ఎం మధుసూధన్,ఉపాధ్యాయులు వెంకటేష్,ధనుంజయ,నాయకులు ఎస్ కె గిరి,అంగన్వాడీ టీచర్లు లేపాక్షి,ఇందిరమ్మ,ఆశా వర్కర్ మహేశ్వరీ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## చాగలమర్రి కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి...

**– ప్రిన్సిపల్ స్వప్నకుమారి.......**




**చాగలమర్రి , మార్చి11( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండలంలోని చాగలమర్రి గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ స్వప్నకుమారి తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసిలో 40 సీట్లు చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బడి బయట ఉన్న బాలికలు, డ్రాప్ అవుట్స్ , అనాధలు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్యాశాఖ ఉన్నతాధికారులు సీటు కేటాయిస్తారన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# యానాది కుటుంబాలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

-- తహసిల్దార్‌కు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ వినతి



**కనిగిరి మార్చి 11 ప్రజాజ్యోతి :** కనిగిరి పట్టణానికి సమీపంలో ఉన్న జగనన్న కాలనీ పరిసర ప్రాంతంలో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగలకు చెందిన యానాది కుటుంబాలకు ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ బుధవారం తహసిల్దార్ జయలక్ష్మిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న జగనన్న కాలనీ ఉత్తర భాగంలో సుమారు 50 కుటుంబాలకు చెందిన యానాది గిరిజనులు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు. కొండ ప్రాంతంలో ఇల్లు లేక, ఇంటి స్థలం లేక తీవ్ర ఇబ్బందులతో చాలా దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న కాలనీలో ఇప్పటికే సుమారు 1250 మందికి ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేసినప్పటికీ ఇంకా సుమారు 300 స్థలాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలు అన్నీ నిరుపేదలే కావడంతో ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇంటి స్థలాలు పొందేందుకు అర్హులని చెప్పారు. కావున వెంటనే అర్హులను గుర్తించి జగనన్న కాలనీలో ఖాళీగా ఉన్న ఇంటి స్థలాలను వారికి మంజూరు చేయాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ జయలక్ష్మిని అబ్దుల్ గఫార్ విజ్ఞప్తి చేశారు.

# లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం

న్యూ పేరెంట్స్‌కు క్విజ్ పోటీలు



**కనిగిరి మార్చి 11 ప్రజాజ్యోతి :** మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఐసీడీఎస్ మరియు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా బుధవారం గురువాజిపేట సెక్టార్ పరిధిలోలి లింగారెడ్డి పల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రం నందు లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత మరియు నూతన తల్లిదండ్రులకు లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్యం ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, పోషకాహారం తీసుకోవడం, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉండవచ్చని వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉంటే ఆరోగ్యకరమైన కుటుంబాలు, ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన తల్లిదండ్రులకు లైంగిక మరియు శిశు ఆరోగ్యంపై అవగాహన పెంచే ఉద్దేశ్యంతో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్ సి హెచ్ సరస్వతి, ఏఎన్ఎం టి శాంతమ్మ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# గాడు అప్పలనాయుడు కుమారుడిని వివాహ వేడుకలో పాల్గొన్న ఎరుబోతు రమణారావు

– ఘనంగా ఆహ్వానం పలికిన అప్పలనాయుడు కుటుంబ సభ్యులు

– నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ రమణారావు





**విశాఖపట్నం , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గాడు అప్పలనాయుడు కుమారుని వివాహ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది. విశాఖపట్నం ఎండాడ నేషనల్ హైవే వి.ఎం.ఆర్.డి. ఏ ఫంక్షన్ హాల్ కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారి ఆహ్వానం మేరకు రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు కుటుంబ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతన వధూవరులు అయిన గాడు ప్రదీప్ చంద్ర ,వెంకట సిందూజ లను ఆయన ఆశీర్వదించారు. ఈయనతో పాటు రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు , రాంభుక్త కన్నారావు ,కంటుభుక్త రామానాయుడు , ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నార్పలలో ఉచిత హెచ్ పి వి టీకాల కార్యక్రమం ప్రారంభం

తల్లిదండ్రులు తమ కుమార్తెలకు తప్పకుండా టీకాలు వేయించండి వైద్యులు :యామియా భూషణ్, రాజా రవీంద్ర చౌదరి

**(నార్పల, ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 11) :** గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా బుధవారం నార్పల మండల వ్యాప్తంగా 14 నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సు గల బాలికలకు స్థానిక ప్రాథమిక వైద్యశాలలో ఉచితంగా హెచ్ పి వి టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వైద్యులు యామియా భూషణ్, రాజా రవీంద్రనాథ్ చౌదరి తెలిపారు అవసరమైన టీకా డోసులు చేరాయని సాధారణంగా ఒక్కో డోసు ధర రూ.3,989 ఉండగా, ప్రభుత్వమే వాటిని పూర్తిగా ఉచితంగా అందిస్తోందని గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు ఈ టీకాలు ఎంతో ఉపయోగపడతాయని,



తల్లిదండ్రులు తమ కుమార్తెలకు తప్పకుండా టీకాలు వేయించుకోవాలని వైద్యులు మరియు వైద్య అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బాలాజీ



సూపర్వైజర్ అకులప్ప, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్యశాల సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయనీయులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సామాజిక తనిఖీ

**బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి = 11 :** బనగాన పల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల మండలము లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము క్రింద 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను చేపట్టిన వివిధ రకములైన పనులకు సంబందించి డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ నెల రోజుల నుంచి తనిఖీ చేసిన పనులకు గాను ఈరోజు ఓపెన్ ఫోరం జరిగినది. ఈ ఓపెన్ ఫోరం నకు శ్రీయుత ప్రాజెక్టు డైరెక్టర్, డిడబ్ల్యూఏ, నంద్యాల వారు హాజరైనారు, మరియు ఈ ఓపెన్ ఫోరం లో విజిలెన్స్ సెక్షన్ నుండి శ్రీ పరమేశ్వర్ గారు మరియు సోషల్ ఆడిట్ సీనియర్ రిసోర్స్ పర్సన్ శ్రీ చంద్ర మోహన్ గారు హాజరైనారు. ఈ ఓపెన్ ఫోరం లో శ్రీయుత ప్రాజెక్టు డైరెక్టర్ గారు గ్రామ పంచాయతీ ల వారీగా తయారు చేసిన తనిఖీ రేపోర్టులను పరిశీలించి యున్నారు. వారి పరిశీలన లో భాగంగా కొన్ని పనులకు సంబందించి రికార్డులు సక్రమంగా లేనందున సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ లను మందలించడమైనది మరియు రికార్డులను పూర్తిగా నిర్వహించవలసినదిగా ఆదేశించి యున్నారు. ప్రతిరోజూ లేబర్ ను పెంచాలని ప్రతి గ్రామమునకు 100 మంది కి తక్కువ కాకుండా పని కల్పించవలయునని అట్లు కాని పక్షమున ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు కనుమారుగైపోతాయని తద్వారా వేతనదారులకు వేతనములు లేక ఇబ్బంది పడుతారని చెప్పారు. పనిదినాలను ప్రత్యేకంగా గ్రామాల వారీగా కేంద్ర ప్రభుత్వము తనికీ చేస్తున్నదని, ఒకవేళ తక్కువ పని దినాలు నమోదు అయిన పక్షమున ఫీల్డ్ మరియు టెక్నికల్ సహాయకుల పోస్టు లు కనుమారుగైపోతాయయని కావున అందర ఫీల్డ్ మరియు టెక్నికల్ సహాయకులు గ్రామాలలో తిరిగి పనులను గుర్తించి పనులు చేపట్టాలని సూచిం చారు. మరియు వివిధ పనులకు సంబంధించి కొలతలలో తేడాలు వచ్చినందున మరియు రికార్డులు సరిగా నిర్వహించనందున వెరసి మొత్తము రూ.71,585/- లను జరిమానా (ఫైన్) విదించినారు, పనుల పురోగతి పెంచాలని, లేబర్ ను పెంచాలని వీలైనన్ని ఎక్కువ పనులను పెట్టాలని సూచించారు.




ఈ కార్యక్రములో మండల పరిషత్ అభివృద్ధి శ్రీ పి. దస్తగిరి బాబు, ఏపీవో శ్రీమతి నిర్మలాదేవి గారు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్, ఫీల్డ్ అధికారి మరియు టెక్నికల్ సహాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల ను తక్షణమే పరిష్కరించాలి

– ఎం ఎల్ ఏ భూమా అఖిల ప్రియా



**ఆళ్లగడ్డ మార్చి 11 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నాడు ఆళ్లగడ్డ మండలనికి సంబందించిన టీడీపీ నాయకులతో గ్రామంలోని సమస్యలన్నీ తెలుసుకొని వారి సమస్యలను వెంటనే తీర్చే విధంగా, సంబంధిత అధికారులందరితో మాట్లాడి తక్షణమే ప్రజల సమస్యలని తీర్చాలని, అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలి అని, ప్రజలెవరు ఇబ్బంది పడకుండా అందరికీ న్యాయం జరగాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అధికారుల ను ఆదేశించడం జరిగింది.

# మార్చి 16 నుంచి ఒంటిపూట బడులు

**బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి = 11 :** మార్చి 16 నుంచి పాఠశాలలు ఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహణ 12:30 గంటలకు మధ్యాహ్న భోజనం అందజేత.

**పదో తరగతి పరీక్ష కేంద్రాలున్న పాఠశాలలు:** మధ్యాహ్నం 1:00 నుంచి సాయంత్రం 5:00 వరకు నిర్వహణ పరీక్షలున్నంతకాలం 10వ తరగతి స్పెషల్ క్లాసులు.

**వేసవి సెలవులు:** ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు

జూన్ 12 నుంచి 2026--27 కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం.

**రంజాన్ ప్రత్యేక వెసులుబాటు:** ఉర్దూ మీడియం పాఠశాలలు ఙ డైట్ కళాశాలలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి 20 వరకు ఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు , మార్చి 20 తర్వాత అదనపు తరగతులు నిర్వాహణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ వెల్లడించారు.

# దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు వితరణ



**కూనవరం మార్చి 11( ప్రజా జ్యోతి ),, :** పోలవరం జిల్లా చింతూరు సబ్ డివిజన్ కూనవరం మండలం కోతులు గుట్ట కస్తూరిబాయి బాలికల స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 40 మంది స్కూల్ పిల్లలకు పరీక్ష ప్యాడ్లను దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగింది పిల్లలందరూ మంచిగా చదివి మంచిగా ఉత్తీర్ణత సాధించాలని బిజెపి మండలం మండలం మహిళా మోర్చా అధ్యక్షురాలు సోయం సుధారాణి తెలియడం జరిగింది దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చింతూరు డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ పరీక్ష సమయంలో ఎటువంటి ఇబ్బందులు కు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. దానధర్మ చారిటబల్ ట్రస్టు ద్వారా పరీక్ష ప్యాడ్లు తీసుకున్నటువంటి పిల్లలు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిజెపి సీనియర్ నాయకులు రామారావు కళాశాల ప్రిన్సిపాల్ సున్నం స్వరాజ్యం సిబ్బంది మరియు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చింతూరు డివిజన్ అధ్యక్షులు గీద శ్రీనివాసరావు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

పంచాయతీ కార్యదర్శి నాగరాజు, టిడిపి యువ నాయకుడు బి కే వీరేష్



**హోళగుంద, మార్చ్ 11,ప్రజా జ్యోతి న్యూస్ –** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామని,గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్దహ్యాట గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, టిడిపి యువ నాయకుడు బి కే వీరేష్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని చెత్త సేకరణ బుట్టలను గ్రామంలో చేశారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా అందించిన బుట్టలలో వేసి పంచాయతీ చెత్త సేకరణ బండిలో వేయాలని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలను నివారించవచ్చని వారు తెలిపారు. గ్రామంలోని గ్రామపంచాయతీ సిబ్బందికీ ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. దాదాపుగా 200 బుట్టలను పంపిణీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాము,కురువ అడివప్ప, కృష్ణ, ఎల్లప్ప,టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కడప నగరపాలక సంస్థ కమిషనర్ మార్నింగ్ విజిట్

డంపింగ్ యార్డ్, మలేరియా స్టోర్, డాగ్ స్టెరిలైజేషన్ కేంద్రం పరిశీలన



**కడప, ప్రజాజ్యోతి -- మణికంఠ:** కడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర నేడు మార్నింగ్ విజిట్‌లో భాగంగా నగర శివారులో ఉన్న డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న చెత్త సేకరణ మరియు నిర్వహణ కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం నగరపాలక సంస్థ మలేరియా స్టోర్‌ను సందర్శించి సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. అలాగే నగరపాలక సంస్థ నిర్వహిస్తున్న డాగ్ స్టెరిలైజేషన్ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న పనులు మరియు నిర్వహణపై ఆరా తీశారు. తదుపరి ఫీల్డ్ విజిట్‌లో భాగంగా నగరంలోని 42వ మరియు 44వ డివిజన్‌లలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఉదయం సమయంలో ఇంటింటికి చెత్త సేకరణ ఎలా జరుగుతుందో ప్రత్యక్షంగా గమనించారు. ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి అందజేసిన ఒక ఎనిమిదో తరగతి విద్యార్థినిని కమిషనర్ అభినం దించారు. ప్రజలు కూడా ఇదే విధంగా చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. అనంతరం జడ్పీ ఆవరణలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను సందర్శించి అక్కడి ఆహార నాణ్యత మరియు పరిశుభ్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు కమిషనర్‌తో పాటు పాల్గొన్నారు.



# ప్రజల వద్దకే పాలన..

**-బాపట్లలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్**

**- వినతులు స్వీకరించి వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ**



**బాపట్ల మార్చి 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బుధవారం బాపట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (పి-4) కార్యాలయంలో ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వద్ద నుంచి ఎమ్మెల్యే స్వయంగా వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ముఖ్యంగా పెన్షన్లు, రేషన్ కార్డులు, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మతులు, భూ సంబంధిత అంశాలపై ప్రజలు తమ సమస్యలను వివరించారు. అర్జీలు స్వీకరించిన వెంటనే ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని, ప్రతి అర్జీదారునికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారాన్ని నిరంతరం పర్యవేక్షిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు తమ సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా నేరుగా పరిష్కారం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు సేవలు అందే వరకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆఫ్ సైట్ మాక్ డ్రిల్









**అగ్నిప్రమాదం జరిగితే సంప్రదించాల్సినది**
**హెచ్.పి.సి.ఎల్ లేదా ఎల్.పి.జి పైపు లైన్ టోల్ ఫ్రీ**
**18002030371**
**అనంతపురం కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్**
**9390102803 / 9390102804**

**(గార్లదిన్నె, ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 11) :** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండల కేంద్రం పెనకచర్ల రోడ్డు నందు హాసన్ నుండి చెర్లపల్లి యల్.పి.జి పైపు లైను వద్ద అత్యవసర ప్రతిస్పందన మరియు విపత్తు నిర్వహణ ప్రణాళికను అనుసరించి ఆఫ్ సైట్ మాక్ డ్రిల్ ను హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. అత్యధికంగా మండే స్వభావం కలిగిన ఎల్.పి.జి గ్యాస్ పైపు లీకు అయినప్పుడు తీసుకోవలసిన చర్యలు, ఒకవేళ అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు అనుసరించాల్సిన పద్ధతుల గురించి ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో ప్రజలను, రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేయడం గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు గ్రామ ప్రజలకు సలహాలు, సూచనలు అందించారు. ముఖ్యంగా పొలాల్లో ఏదయినా జేసిపి పని చేయించేటప్పుడు లేదా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసేటప్పుడు భూమి లోపల 1.5 మీటర్ లోతులో పైపు లైన్ ఉంటుంది కనుక తెలియక పైపు లైన్లు పోయిన చోట తవ్వితే పైపు లైన్లు పగిలి గ్యాస్ విడుదల అయ్యే ప్రమాదం ఉంటుంది. అలాంటి సమయంలో హెచ్.పి.సి.ఎల్ వారి బేస్ కేంద్రంలో 24 గంటలు మా సిబ్బంది అందుబాటులో ఉంటుందని, ప్రమాదం జరిగిన వెంటనే మా కేంద్రాలలోని టోల్ ఫ్రీ నంబర్ 18002030371 లేదా అనంతపురం కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 9390102803 ఒ 9390102804 కు సమాచారం ఇవ్వవలయును. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ విష్ణు చరణ్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి రాధాకృష్ణ, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విపత్తు ప్రణాళిక అధికారిని టి పద్మావతి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మనోహర్ రెడ్డి, గార్లదిన్నె తహసిల్దార్ బి ఈరమ్మ, గార్లదిన్నె ఎస్సై యం డి గౌస్, ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ దిలీప్ కుమార్ మరియు వారి సిబ్బంది, ఎలక్ట్రిసిటీ ఏఈ విజయ్ కుమార్, గ్రామ ఉప సర్పంచ్, జిల్లా అగ్నిమాపక సిబ్బంది, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అభిమన్యు దాస్, పైప్లైన్ మేనేజర్ నాగార్జున రెడ్డి, ఎస్ భరత్ నాయక్, అసిస్టెంట్ మేనేజర్ ముకుంద రాఘవ, సీనియర్ ఆపరేషన్ ఆఫీసర్ జి సాయి ప్రశాంత్, హెచ్. పి.సి.ఎల్ టాప్ ఆఫ్ స్టేషన్ అనంతపురం సిబ్బంది, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, మ్యూచువల్ ఎయిడ్ మెంబెర్స్ బి.పి.సి.ఎల్ గుత్తి, ఐ.ఓ.సి.ఎల్ గుంతకల్ అధికారులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై లక్ష్మీకాంతం

**-- లంపకలోవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం**





**కాకినాడ జిల్లా మార్చి 11( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం మాదకద్రవ్యాలు, ఫోక్సో చట్టం,మిస్సింగ్,గుడ్ టచ్,బ్యాడ్ టచ్ తదితర అం శాల పై విద్యార్థినీ విద్యా ర్థులకు అవగాహన సదస్సు నిర్వ హిం చారు.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ విద్యా ర్థిని విద్యార్థులంతా నిషేధిత మ త్తు పదార్థాలకు దూరంగా ఉం డాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు.సోషల్ మీడియాలో పరి చయాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.1930,1972 టోల్ ఫ్రీ నెంబర్ల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.విద్యార్థి దశ నుండే మంచి లక్షణాలను అలవర్చుకొని దేశం మెచ్చే పౌరులుగా ఎదగాలని ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మరియు అధ్యాపక బృందం,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించిన మూది నారాయణస్వామి



**కాకినాడ జిల్లా మార్చి ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ఆడపిల్లలు భవిష్యత్తులో ఎటువంటి క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన హెచ్ పి వి వాక్సినేషన్ ను ఏలేశ్వరంలో దాకమర్రి లోవరాజు కమ్యూనిటీ హాల్లో డిప్యూటీ డిఎంహెచ్వో ప్రశాంతి సమక్షంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ మూది నారాయణ స్వామి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మూది నారాయణ స్వామి మాట్లాడుతూ ఆడపిల్లల్లో క్యాన్సర్ ముప్పును తప్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్ పి వి టీకాల పంపిణీ చేస్తుందన్నారు.దీని వల్ల భవిష్యత్తులో వారు క్యాన్సర్ బారిన పడకుండా ఉండేదుకు సహకరిస్తుందన్నారు.ప్రతీ ఒక్కరూ ఈ వాక్సినేషన్ చేయించుకోవాలని,ప్రభుత్వానికి సహక రించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు,కోణాల వెంకటరమణ,పెంద్ర శ్రీను,రాయుడు చిన్నా, మామిడి లలిత,శంఖాని బాబ్జి, కోరాడ కృష్ణమోహన్,ఆసుపత్రి సిబ్బంది మణికుమార్,ఎస్వి రమణ,ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు మార్చి 11 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని 12వ వార్డు కథలగేరి టిడిపి నాయకుడు కొండపల్లి గిడ్డయ్య, మరియు టిడిపి నాయకుడు మహేష్ ప్రత్యేక ఆహ్వానం మేరకు గుంతకల్లు మండలం దోనిముక్కల గ్రామం నందు దేవర కార్యక్రమంలో పాల్గొని గిడ్డయ్య, మహేష్ ఆతిథ్యాన్ని స్వీకరించిన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి.ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు 12 వ వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు దోనిముక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసిన ఎస్ఐ లోకేష్ కుమార్..



**కంబదూరు మార్చి 11(ప్రజా జ్యోతి) న్యూస్ :** కంబదూరు మండలం లోని చెన్నంపల్లి గ్రామ చివర్లో ఉన్న వంక నుండి అక్రమంగా ఇసుక ను తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు, బుధ వారం తన సిబ్బంది తో కలసి దాడులను చేపట్టి, ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకున్నామని స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్ మీడియాకు తెలిపారు.మట్టి మాఫియా జరిగినా, మండలం లోని ఇతర గ్రామాలనుండి ఇసుకను చట్ట విరుద్ధంగా రవాణా చేస్తున్నట్లు సమా చారం వస్తే, చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశా రు..అలా ఏ గ్రామంలో నైనా ఇసుకను తోడేస్తుంటే 9490108374 అనే నెంబర్ కు చేరవేస్తే, అటువంటి వారి వివరాలను గోప్యంగా ఉంచి తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు.

# కావూరి సాంబశివరావు మృతికి 'అనంత' సంతాపం



**(ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి మార్చి 11) :** మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. ఐదు సార్లు ఎంపీగా పని చేసిన కావూరి సాంబశివరావు.. యూపీఏ హయాంలో కేంద్ర మంత్రిగా కూడా ఉన్నారని గుర్తు చేసుకు న్నారు. ఆ సమయంలో తాను అనంతపురం ఎంపీగా ఉన్నానని, కావూరితో తనకు ప్రత్యేక అనుబంధం ఉండేదని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తన పదవికి రాజీనామా చేశారని, ఆ తర్వాత క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారని తెలిపారు. కావూరి మరణంతో ఏపీ రాజకీయాల్లో ఒక అనుభవజ్ఞుడైన నాయకుడిని కోల్పోయామని తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో ప్రభుత్వ రంగ సంస్థలు, ఆటో మొబైల్, పరిశ్రమల అభివృద్ధికి కావూరి కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన మరణం బాధాకరమని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బాలికల గురుకుల పాఠశాల డా. అంబేద్కర్ గర్ల్స్ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించిన

**: సీఐ రామకృష్ణ**



**గోపవరం మార్చి 11 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేలు అర్బన్ సి.ఐ రామకృష్ణ బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మడకల వారి పల్లె డా. అంబేద్కర్ గర్ల్స్ స్కూల్ ను బుధవారం సాయంత్రం బద్వేలు అర్బన్ సి.ఐ రామకృష్ణ సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, స్కూల్, మరియు హాస్టల్‌లో ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అదేవిధంగా, విద్యార్థులలో అవగాహన పెంచే ఉద్దేశంతో బాల్య వివాహ నివారణ, మహిళా భద్రత, 'శక్తి' యాప్ వినియోగం, అత్యవసర సేవలైన డయల్ 112, 1090 మహిళా హెల్ప్‌లైన్ గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. పోలీసు శాఖ విద్యార్థుల భద్రత, శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు.

## నేడు ఆమదాలవలస లో వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం

**- పార్టీ కేడర్ హాజరు కావాలి**

**- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**- వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** నేడు వైఎస్సార్సీపీ 16 వ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమాన్ని ఆమదాలవలస వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పొందూరు మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా ,రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ఆవిర్భవించిన వైసీపీ వ్యవస్థాపక కార్యక్రమంలో మండల సర్పంచులు , ఎంపిటిసిలు , నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## హోటల్లో పై సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక తనిఖీ



**ఎమ్మిగనూరు మార్చ్ 11(ప్రజా జ్యోతి ):** పట్టణంలో హోటళ్లలో గృహ అవసరాలకు వాడే గ్యాస్ సిలిండర్లను డొమెస్టిక్, అక్రమంగా వినియోగిస్తున్నారనే సమా చారం తో సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు ఆకస్మితంగా దాడులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్న 110 డొమెస్టిక్,కమర్షియల్ 30 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డొమెస్టిక్ సివిల్ సప్లయర్ రాజా రఘువీర్ ,మాట్లాడుతూ.. సామాన్య ప్రజల కోసం ప్రభుత్వం కేటాయించే రాయితీ సిలిండర్లను హోటల్ యజమానులు వాడటం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. వ్యాపార సంస్థలు తప్పనిసరిగా కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు.లాభాపేక్షతో నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే భారీ జరిమానాలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## వీఆర్వోల మండల కమిటీ ఎన్నిక



**గుంతకల్లు మార్చి 11 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర విఆర్వోల సంఘం ఆదేశాల మేరకు బుధ వారం గుంతకల్లు మండల రెవెన్యూ మండల కమిటీ ఎన్నికలను నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, కార్యదర్శిగా పవిత్ర, కోశాధికారిగా సాయి పవన్, సంయుక్త కార్యదర్శిగా చిట్టిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# కడపలో నూతన పల్స్ హాస్పిటల్ ప్రారంభించిన వైఎస్ భారతి రెడ్డి



**కడప ప్రజాజ్యోతి మణికంఠ :** కడప నగరంలో నూతనంగా నిర్మించిన పల్స్ హాస్పిటల్ ను నిన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా భారతి రెడ్డి మాట్లాడుతూ, కడప ప్రజలకు ఆధునిక వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ పల్స్ ఆసుపత్రి ప్రారంభించబడటం ఆనందకరమని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఆసుపత్రి ద్వారా మరిన్ని వైద్య సేవలు అందించాలని, సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, వైద్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవరకు హాజరైన ఇరిగేలా సూర్యనారాయణ రెడ్డి



**ఆళ్లగడ్డ మార్చి 11 ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలం బొల్లవరం గ్రామం శ్రీ పెద్దమ్మ తల్లి దేవర సందర్భంగా బండి శీను. బండి నారాయణ ఆహ్వానం మేరకు హాజరై వారి ఆదిత్యాన్ని స్వీకరించిన ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ తాలూకా అధికార ప్రతినిధి శ్రీ ఇరిగేల సూర్యనారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వీరయ్య..సర్పంచ్ నాగ మద్దిలేటి రెడ్డి ముత్తులూరు బండి హరి మిద్దె రామ పుల్లయ్య జనసేన ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వంగా గీతా విశ్వనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తోట నరసింహం,తోట శ్రీ రాంజీ



**కాకినాడ జిల్లా మార్చి 11(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** వంగా సత్యనారాయణ మూర్తి మృతి తీరని లోటని జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ మంత్రి తోట నరసింహం,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ అన్నారు.పిఠాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి,మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ బావ గారైన వంగా సత్యనారాయణ మూర్తి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కాకినాడలో జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ మంత్రి తోట నరసింహం,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముందుగా ఆయన వారు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఆయన మృతి తీరని లోటని తోట నరసింహం,తోట శ్రీ రాంజీ అన్నారు.ఈ కార్యక్రమంలో గొన్యాల కృష్ణార్జున,వైసిపి నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# ఘనంగా ఫేర్వెల్ సంబరాలు.

సంబరాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు.






**రుద్రవరం మార్చి 11 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకట రమణ ఆధ్వర్యంలో బుధవారం ఫేర్వెల్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో , సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు , గ్రామస్తులు పాల్గొన్నారు.





# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కు కావాల్సిన వస్తువులను అందచేసిన అంకేం ఇందిరా ప్రియదర్శిని...!!

**జి.కొండూరు:( మార్చి 11,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్,సతీమణి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో... .జి.కొండూరు మండలం కేంద్రంలోని శాగం శివరామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈనెల మార్చి 16 వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో..పాఠశాల పూర్వ విద్యార్థి తమ్మిశెట్టి దుర్గారావు తో కలిసి సుమారు 70 మంది





విద్యార్థులకు పరిక్షలకు అవసరమైన ప్యాడ్, పెన్నులు, జామెట్రీ బాక్స్ తదితర వస్తువులను అందచేసారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడతూ..ఉన్నత స్థానాలకు వెళ్లడానికి పదవ తరగతి మెదటి అడుగు, కావున విద్యార్థులు అందరూ పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులై పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో కలిసి హాల్ టికెట్ విద్యార్థులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీబాబు మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమిషన్ సభ్యుడిగా!..పట్టాభిషేకం!...

**వి.ఆర్.పురం,మార్చి11(ప్రజాజ్యోతి):** ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ అధినేత ఉండవల్లి గాంధీ బాబు,కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల సంరక్షణకమీషన్ సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.వివరాల్లోకి వెళ్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గాంధీబాబును మరోసారి రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమిషన్(ఏ.పి.ఎస్.సి.పి.సి.ఆర్) సభ్యుడిగా నియమించింది. 2017 నుంచి 2022 వరకు సభ్యుడిగా బాలల హక్కుల చట్టాల ప్రకారం అనేక సున్నితమైన కేసులను రాజీలేకుండా పరిష్కరించిన గాంధీబాబు అనుభవం బాలల సంరక్షణలో మరింత శక్తిమంతమైన చర్యలకు ఉపయోగ పడుతుందని ప్రశంసిస్తున్నారు.గాంధీబాబు గత పీరియడ్‌లో హక్కుల ఉల్లంఘనల సంబంధితఅనేక కేసులకు న్యాయంజరిగేలా కృషిచేశారు.ఈ కొత్త నియామకం బాలల అభివృద్ధి కార్యక్రమాల్లోమరోముందుడుగుగా మారుతుందని, "గాంధీబాబు వంటి అనుభవజ్ఞులైన వ్యక్తి మళ్లీ సభ్యుడిగా వచ్చినందుకు



బాలల హక్కుల రక్షణలో మరింత ముందడుగనిఅన్నారు. గాంధీబాబు తన ప్రసంగంలో "బాలల హక్కులు రక్షించడం మాత్రమే కాక,వారిభవిష్యత్తును నిర్మించడమే!నాలక్ష్యం మని పేర్కొన్నారు.ఈ అవకాశంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉండే బాలల సమస్యలకు వేగవంతమైన పరిష్కారాలు ఆశించ బడుతున్నాయి. ప్రభుత్వం ఈనియామకం ద్వారా! బాలల హక్కుల చట్టంఅమలులో మరింత దృఢత్వం చేస్తుందని స్పష్టం చేసింది.ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ అధినేతగా,ఏజెన్సీ ప్రాంతంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించా రని, గోదావరి,శబరి వరదల్లో వందలాది మంది వరద బాధితులకు సహాయ సహకారాలు అందించి అద్భుతమైన సేవలు అందించారని బాలల భవిష్యత్ అద్భుతంగా నిర్మించడమే ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ చైర్మన్ గాంధీ బాబు,లక్ష్యంగా పనిచేసిన అద్భుతమైన నేతగా ఏజెన్సీ ప్రజలు అభినందిస్తున్నారు.

# ఉత్సాహంగా మహిళా దినోత్సవ వేడుకలు.

అహోబిలంలో మహిళలకు పోటీలు, బహుమతులు

**ఆళ్లగడ్డ మార్చి 11 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామం కొత్త కొట్టాల లో బుధవారం శ్రీనివాసన్ సర్వీస్ ట్రస్ట్ (టీవీఎస్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌టి (టీవీఎస్) సివిల్ హెడ్ అరుణ, సీనియర్ కమ్యూనిటీ అభివృద్ధి అధికారి నితిన్ కృష్ణ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా బలమైన స్థంభమని పేర్కొన్నారు.ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబం చదువుకుంటుందని, మహిళ ముందుకు వస్తే సమాజం కూడా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. మన జీవితంలో అమ్మ, అక్క, చెల్లి, భార్యగా ప్రతి మహిళ ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఇంటి బాధ్యతలు నిర్వహిస్తూ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర అమూల్యమని, సమాజ అభివృద్ధిలో కూడా వారు కీలకంగా నిలుస్తున్నారని కొనియాడారు.అనంతరం మ్యాజిక్ బస్ సంస్థ సభ్యులను పరిచయం చేశారు.ఈ సందర్భంగా మ్యాజిక్ బస్ అకడమిక్ ఎడ్యుకేటర్ ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ పిల్లలు మరియు యువతకు మంచి భవిష్యత్తు అందించేందుకు కృషి చేస్తున్న ఒక సామాజిక సేవా సంస్థ అని తెలిపారు.ఈ సంస్థ స్కూల్ పిల్లలకు జీవిత నైపుణ్యాలు, ప్రాథమిక గణితం, ఇంగ్లీష్, ఆరోగ్యం మరియు పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, టీమ్ వర్క్ వంటి మంచి అలవాట్లు అలవర్చుకుంటారని పేర్కొన్నారు. పిల్లలు చదువులో ముందుకు రావడం, వారి భవిష్యత్తు మెరుగుపడటం మరియు సమాజం అభివృద్ధి చెందడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ ప్రోగ్రాంలో పాల్గొనడానికి ప్రోత్సహించాలని, అలా చేస్తే వారికి మంచి జ్ఞానం, నైపుణ్యాలు మరియు మంచి భవిష్యత్తు దక్కుతుందని సూచించారు.అనంతరం మహిళలకు పలు పోటీలు నిర్వ హించారు. ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాలొ న్నారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌టి సిబ్బంది ప్రభాకర్, గ్రామాలయా సిబ్బంది శ్రావణి, మ్యాజిక్ బస సిబ్బంది ఉమాదేవి, మయూరి బాయి, కళ్యాణ్ మరియు మహిళలు పాల్గొన్నారు.



# హెడ్ కానిస్టేబుల్ జి. వీరరాజుకు పోలీసు లాంఛనాలతో అంతిమ వీడ్కోలు

**బాపట్ల మార్చి 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా పోలీసు శాఖలో సేవలందించిన హెడ్ కానిస్టేబుల్ జి. వీరరాజు మృతి పోలీసు వర్గాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వేటపాలెం స్వగ్రామంలో ఆయనకు పోలీసులు లాంఛనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.చీరాల డీఎస్పీ ఎండీ. మోయిన్, ఇతర పోలీసు అధికారులు వీరరాజు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన పోలీసు సిబ్బంది మృతి చెందడం బాధాకరమని ఎస్పీ పేర్కొన్నారు. వారి కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వేటపాలెం గ్రామానికి చెందిన వీరరాజు 1991లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరి, అనంతరం సివిల్ విభాగంలో పనిచేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లలో సేవలు అందించి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం ఇంకొల్లు పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు.గుండె సంబంధిత అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతున్న వీరరాజు ఇటీవల గుంటూరులో చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్నారు. అనంతరం గుండెనొప్పి రావడంతో చీరాలలోని ఆసుపత్రికి తరలించగా వైద్యులు ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు.వీరరాజు



పార్థివ దేహానికి పోలీసులు, ప్రజా ప్రతినిధులు, బంధువులు నివాళులర్పించారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం చీరాల డీఎస్పీ ఎండీ. మోయిన్ లక్ష రూపాయల నగదును వీరరాజు భార్య వెంకట కృష్ణవేణికి అందజేశారు. అనంతరం స్థానిక శ్మశానవాటికలో పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

# పాలిసెట్‌కు ఉచిత కోచింగ్


## ఏప్రిల్ 1 నుంచి ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ప్రారంభం



**మార్చి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యలో ప్రవేశం పొందేందుకు నిర్వహించబడే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలిసెట్) -- 2026కు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రొద్దుటూరు ప్రిన్సిపాల్ పాలెం గురుమూర్తి రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు పూర్తయ్యిన అనంతరం ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రొద్దుటూరులో పాలిసెట్ -- 2026కు ఉచిత కోచింగ్ తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా విద్యార్థులకు గణితం, భౌతికశాస్త్రం మరియు రసాయనశాస్త్రం అంశాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని చెప్పారు.పాలిసెట్ ద్వారా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రొద్దుటూరులో సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ వంటి ముఖ్యమైన బ్రాంచ్‌లలో ప్రవేశానికి సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిప్లమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, అలాగే ఉన్నత విద్యగా బీటెక్ రెండవ సంవత్సరంలో చేరే అవకాశం కూడా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తక్కువ సమయంలో మంచి ఉద్యోగావకాశాలు కలిగించే కోర్సులు కావడంతో పాలిటెక్నిక్ విద్యకు ప్రస్తుతం మంచి ప్రాధాన్యం పెరుగుతోందని చెప్పారు.అలాగే పాలిసెట్ -- 2026 పరీక్షకు దరఖాస్తులు ఏప్రిల్ 4 వరకు స్వీకరించ బడతాయని, పరీక్ష ఏప్రిల్ 25న నిర్వహించబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. లేదా 9502078159/9912342022 మొబైల్ నెంబర్ లను సంప్రదించాలని తెలిపారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఆర్య వైశ్యులు పెద్ద ఎత్తున వెళ్లుదాం

: డాక్టర్ పత్తి హిమ బిందు



**గుంతకల్లు మార్చి 11 (ప్రజా జ్యోతి):** ఆర్యవైశ్య సంఘం మరియు అనుబంధ సంఘాల సభ్యులతో శ్రీ వాసవి దేవాలయం లో డాక్టర్ పత్తి హిమబిందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ మార్చి 16వ తేదీన ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు ట్రస్ట్ వారిచే, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరా వతి లోని తుళ్లూరులో జరగబోవు అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి పెద్ద ఎత్తున ఆర్యవైశ్య సోదర సోదరీమణు లు పెద్ద ఎత్తున తరలి వచ్చి, ఈ కార్యక్రమంను విజయవం తం చేయవలసిందిగా డాక్టర్ పత్తి హిమబిందు

# కన్నాయిగూడెంలో పందుల స్వైరవిహారం
# దుర్వాసనతో ప్రజల విలవిల!

## అంటువ్యాధుల గుప్పిట్లో కన్నాయిగూడెం!
## చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి






**ఎటపాక, మార్చి 11 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా ఎటపాక మండలం కన్నాయిగూడెం పంచాయతీలో పందులు విచ్చలవిడిగా తిరుగుతూ గ్రామస్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని వీధులు, ఇళ్ల పరిసరాల్లో పందులు గుంపులుగా తిరుగుతూ తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని తెలిపారు. పందులు ఇళ్ల చుట్టూ తిరగడం, ఇళ్ల పక్కనే పడుకోవడం, గాయాలతో తిరగడం వల్ల అసహ్యకరమైన దుర్వాసన వస్తోందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఆ దుర్వాసన కారణంగా గ్రామంలో నివసించే ప్రజలకు జ్వరం, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, దగ్గు, తుమ్ములు, తలనొప్పి వంటి ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై కన్నాయిగూడెం పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపించారు. పందులను పెంచుతున్న వారిపై తక్షణ చర్యలు తీసుకుని గ్రామంలో పరిశుభ్రతను కాపాడాలని కోరారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కన్నాయిగూడెం ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# మిట్టపల్లెలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ఆళ్లగడ్డ మార్చి 11 ప్రజా జ్యోతి న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని మిట్టపల్లె గ్రామంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ నంద్యాల జిల్లా పరిశీలకులు పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి, అధికార ప్రతినిధి ఇరిగేల సూర్య నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.రాయలసీమ జోన్ కమిటీ సభ్యుడు ఎంఎస్ మాబు హుస్సేన్, మిట్టపల్లె గ్రామ జనసేన నాయకుడు పెనుగొండ హుసేనయ్య ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాబు హుస్సేన్ మాట్లాడుతూ మిట్టపల్లె గ్రామంలో ఒక్క రోజులోనే 100 మందికి పైగా జనసేన ఉద్యమి సభ్యత్వం నమోదు చేసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దూదేకుల కొట్లో బాబు, జాకీర్‌తో పాటు జనసేన కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్‌టీసీ గ్యారేజీలో మహిళా దినోత్సవ వేడుకలు




**బాపట్ల మార్చి 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాపట్లలోని ఆర్‌టీసీ గ్యారేజి ఆవరణలో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల జిల్లా హార్టికల్చర్ అధికారి ఏటా ఉషా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా అనేక మంది మహిళలు తమ కృషితో విశేషమైన విజయాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మహిళలు తమ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని విద్య, ఉద్యోగం, సామాజిక రంగాల్లో మరింత ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ మహిళా ఉద్యోగుల సేవలను కొనియాడుతూ పలువురిని సన్మానించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ మహిళా ఉద్యోగులకు నగదు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలను అధికారులు అందజేశారు. కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఉద్యోగంలో ఎదురయ్యే సవాళ్లు మరియు అవకాశాల గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ అధికారులు, ఉద్యోగులు, మహిళా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతినిధులు, ఉద్యోగులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి



**మార్చి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** గోపవరం పంచాయితీ పరిధిలో 33 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమం పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి.నియోజకవర్గ పరిధిలోని గోపవరం పంచాయితీ నందు గోపవరం గ్రామంలో 18లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు, శ్రీనివాసపురం స్కాలర్స్ హైస్కూల్ వెనకవైపు నుండి హైస్కూల్ ప్రక్కన వరకు ఇరువైపుల 15లక్షల రూపాయల నిధులతో కాలువల పనులను ప్రారంభించుటకు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య,మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి,యువనాయకుడు బచ్చల వీరప్రతాప్. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి రామాంజనేయులు, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ పట్నం లక్ష్మణ్, నాయకులు ద్వారాకచర్ల రాఘవరెడ్డి, మాజీ కౌన్సిలర్ తాటిశ్రీనివాసులు యాదవ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ




**మార్చి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో రంజాన్ మాసం పురస్కరించుకొని అమ్మా నాన్న మదర్ థెరిస్సా షబ్బీర్ వృద్ధాశ్రమంలో పేద వృద్ధులకు నూతన దుస్తులు అందించడం జరిగింది. వెలవలి గ్రామం వాస్తవ్యులు హుస్సేన్ సహకారంతో దాదాపు 55 మంది వృద్ధులకు నూతన దుస్తులను రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ వృద్ధులకు దివ్యాంగులకు అడిగిన వెంటనే దాతలు సహకరించడం చాలా అభినందనలు తెలుపుకుంటున్నాము కానీ దాతలకు కుటుంబాలను ఈ రంజాన్ మాసంలో భగవంతుడు వారి నిండు నూరేళ్లు ఆరోగ్యం మనస్ఫూర్తిగా ఉండాలని కోరుకుంటూ ఇటువంటి కార్యక్రమం పేదవారి కోసం ధనవంతులు సాయం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి జ్యోతి కేశవ లక్ష్మి సావిత్రి అల్తాఫ్ ఎద్దు సుబ్బరాయుడు అమ్మ నాన్న మదర్ థెరిస్సా షబ్బీర్ వృద్ధాశ్రమం మేనేజర్ మరి వారి మిత్రబృందం పాల్గొనడం జరిగింది.

# హాస్టల్ విద్యార్థులకు ఇంటి వాతావరణం కల్పించాలి - ఎమ్మెల్యే నంద్యాల



**మార్చి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రభుత్వ వార్డెన్స్ ప్రభుత్వ హాస్టల్స్ లో ఉండే ప్రతి విద్యార్థి, విద్యార్థినీలను సొంత బిడ్డల్లా చూసుకోవాలని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సూచించారు. బుధవారం ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ హాస్టల్స్ వార్డెన్స్ తో సమావేశం నిర్వహించారు. హాస్టల్స్ లోని సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రెండు రోజుల్లో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. హాస్టల్స్ లో ఉన్న ప్రతి విద్యార్థిని కన్నబిడ్డల్లా చూసుకోవాలని, భోజనం మెనూ ప్రకారము పెట్టాలని ఆదేశించారు. తాను హాస్టల్స్ ను సడెన్ విజిట్ చేస్తానని అప్పుడు అవకతవకలు ఉంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోండి - మైదుకూరు డీఎస్పీ



**మార్చి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఉగాది రంజాన్ పండుగలుపురస్కరించుకొని ఈరోజు మైదుకూరు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో పీస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో డి.ఎస్.పి మాట్లాడుతూ ప్రజలు సోషల్ మీడియా యూట్యూబ్ చేసి మోసపోవద్దని ప్రశాంత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలని చెప్పారు సీఐ రమణారెడ్డి మాట్లాడుతూ మైదుకూరు లో ఎలాంటి గొడవలు జరగకుండా పండుగ లు జరుపుకోవాలని గొడవలు జరిగే అవకాశం ఉంటే పోలీస్ వారికి తెలపాలని చెప్పారు ఈ కార్యక్రమం లో మైదుకూరు పట్టణ పరిధి లోని పీస్ కమిటీ సభ్యులు మత పెద్దలు పాల్గొన్నారు.

# కావూరు సాంబశివరావు కి ఘనంగా నివాళులు అర్పించిన అక్కల రామ్మోహన్ రావు (గాంధి)




**జి.కొండూరు:( మార్చి 11,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఇంచార్జ్ జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కడ రామ్మోహన్ రావు (గాంధీ) బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ, మాజీ కేంద్ర మంత్రివర్యులు 5 సార్లు పార్లమెంట్ సభ్యులు గా పనిచేసిన కావూరు సాంబశివరావు మృతి చెందడంతో. ..మృతుడు కావూరు సాంబశివరావు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాజీ కేంద్ర మంత్రివర్యులు 5 సార్లు పార్లమెంట్ సభ్యులు గా పనిచేసి పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమలు చేసి సౌమ్యులు గా గుర్తింపు పొందారన్నారు.అలాగే కావూరు సాంబశివరావు మంత్రి వర్గం లో 2013 సంవత్సరం లో నాకు అల్ ఇండియా హ్యాండీ క్రాఫ్ట్ డైరెక్టర్ నియమించినారు వారికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని తెలిపారు.

# పొందూరులో జోరుగా జనసేన క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్** :పొందూరు మండలంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా కార్మికులు, డ్రైవర్లను కలుస్తూ జనసేన సభ్యత్వం ద్వారా లభించే ఇన్సూరెన్స్ ప్రయోజనాలను వారికి వివరించారు. సభ్యత్వం ద్వారా లభించే ఇన్సూరెన్స్ సదుపాయాలను తెలియజేశారు. ప్రమాదాలు లేదా అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు సభ్యులకు ఆర్థిక భద్రత కల్పించే విధంగా ఈ ఇన్సూరెన్స్ ఉపయోగపడుతుందని తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు ,పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు ,ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు , పొందూరు మండల కార్యదర్శి ఆబోతుల దినేష్ కుమార్, దుర్గాశి ఈశ్వరరావు, గొర్లె రామకృష్ణ, దుర్గా ప్రసాద్, జయకృష్ణ పాల్గొన్నారు.

# మొదటి రోజు 1,245 మంది 14 ఏళ్ల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్





**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 11) :** అనంతపురం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా హెచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ, పట్టణ ఆరోగ్యంద్రాలోనూ, ప్రాంతీయ ఆసుపత్రులలో, కమ్యూనిటీ ఆసుపత్రులలో మొత్తం 1,245 మంది 14 సంవత్సరాల బాలికలకు వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఇందులో భాగంగా తాడిపత్రి ఏరియా ఆసుపత్రిలో జరిగిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు జెసి.అస్మిత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే వ్యాక్సిన్ వేయించుకున్న అమ్మాయిలకు ధ్రువ పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇన్చార్జ్ అధికారి డా.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డా.నాగ శశిభూషణ్ రెడ్డి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డా.డేవిడ్, ఆర్ఎంఓ డా. కృష్ణవేణి, స్థానిక కౌన్సిలర్ పర్వీన్, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ డిఎంహెచ్వో డా. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 16,449 మంది 14 సంవత్సరాల బాలికలను గుర్తించడం జరిగిందని, వీరందరికీ కూడా వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని, ఈ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రతిరోజు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వేయడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలో ఉన్నటువంటి 14 సంవత్సరంలోపు బాలికలు వారికి అందుబాటులో ఉన్నటువంటి ఆసుపత్రికి వెళ్లి తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని, తద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

# నార్పలలో జెండర్ 17 మాడ్యూల్స్ పై శిక్షణా కార్యక్రమం




**(నార్పల, ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 11) :** అనంతపురం జిల్లా నార్పల మండలంలో కుళాయి స్వామి మండల సమాఖ్య వెలుగు కార్యాలయం నందు జండర్ మరియు ఆహారము పోషణ ఆరోగ్యము గ్రామ సమైక్య ఈసీ సభ్యులకు మరియు గ్రామ సంఘం జెండర్ కమిటీ సభ్యులకు వివోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగ వివక్షతను నిర్మూలించడం, బాల్యవివాహాలను నిర్మూలించడం, గృహ హింస మరియు లింగ ఆధారిత హింస, పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి జెండర్ సమానత్వం స్త్రీ పురుషుల మధ్య భేదాలు, స్త్రీల సమస్యలు, హక్కులు వాటిపైన సభ్యులకి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం, ×జణూ సూపర్ వైజర్ సునాలిని, మధుమలిని హెల్త్ డిపార్ట్మెంట్ ్రానచీ జితన్ భీ, మండల సమాఖ్య సిబ్బంది సీసీలు రత్నకుమారి , ఎర్రి నాగప్ప , నా యేసయ్య నారాయణస్వామి మండల సమాఖ్య అకౌంటెంట్ వివో లీడర్స్, మరియు వివోఏలు మరియు హెల్త్ సబ్ కమిటీ జెండర్ సబ్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# బాపట్ల అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి స్పందన



**బాపట్ల మార్చి 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బాపట్ల పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ, బాపట్ల అభివృద్ధి కోసం తాను గత పదేళ్లుగా చేసిన కృషి ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బాపట్లను జిల్లాగా ఏర్పాటుచేయడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశామని, ఆ ప్రక్రియలో అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయలేదని తెలిపారు. బాపట్ల జిల్లా ఏర్పాటుతో స్థానిక ప్రజలకు పరిపాలనా సౌలభ్యం పెరగడంతో పాటు పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందన్నారు.జిల్లా ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడినట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజల ఆస్తుల విలువలు పెరగడం, మౌలిక సదుపాయాలు మెరుగుపడడం వంటి మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పారు. ఈ అభివృద్ధి అంశాలను ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు.ఇక ఈ నెల 12వ తేదీన జరగనున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, వార్డులో పార్టీ శ్రేణులు ఐక్యంగా నిర్వహించాలని ఆయన కోరారు. కార్యక్రమాలను విజయవంతం చేసి పార్టీ ఆత్మస్థైర్యాన్ని మరింత పెంచాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.ఈ సమావేశంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కాగిత యజ్రయ్య, ఏడుకొండలరెడ్డి, హరి ప్రకాష్, కొక్కిలిగడ్డ చెంచయ్య, జోగి రాజా, వడ్డే మొక్కల డేవిడ్ తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప నగరంలో అధిక శబ్దాలు కలిగించే 50 సైలెన్సర్లను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసిన పోలీసులు!

## కంపెనీ ఫిట్టెడ్ కాకుండా అధిక శబ్దాలు వచ్చే సైలెన్సర్లను వాడితే కఠిన చర్యలు - కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు హెచ్చరిక!



**మార్చి 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కడప నగరంలో సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న ద్విచక్ర వాహనాలపై జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పోలీసులు ఉక్కుపాదం మోపారు. కడప టౌన్ డి.యస్.పి. ఎ. వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కడప ట్రాఫిక్ సీ.ఐ సురేష్ రెడ్డి టూవీలర్లకు కంపెనీ బిగించిన సైలెన్సర్లను మార్చి అధిక శబ్దం చేసే సైలెన్సర్లు బిగించుకొని తిరుగుతున్న 50 సైలెన్సర్లను ఇటీవల స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బుధవారం సాయంత్రం రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు. ఎవరైనా అధిక శబ్దం చేసే సైలెన్సర్లను వినియోగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కడప డి.ఎస్.పి హెచ్చరించారు.మెకానిక్ లు ఎవరైనా శబ్దం చేసే సైలెన్సర్లను వాహనాలకు అమర్చితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్ డ్రైవింగ్ చేసే పిల్లల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి హెచ్చరించడం జరిగిందని డి.ఎస్.పి తెలిపారు. యువత అతి వేగంతో వాహనాలు నడిపి తమ ప్రాణాలను పోగొట్టుకోకూడదని డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు సూచించారు.

# గర్భాశయ క్యాన్సర్ ను నివారించడంలో హెచ్పివి వ్యాక్సిన్ రక్షణ కవచం

--డాక్టర్ యశస్వి



**కాకినాడ జిల్లా మార్చి 11( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారించడంలో హెచ్పివి వ్యాక్సిన్ రక్షణకవచంలా పనిచేస్తుందని పెద్దిపాలెం పిహెచ్సి వైద్యాధికారి ఎస్ఎస్వీ చెప్పారు. మండలంలోని పెద్దిపాలెం ప్రాథమిక వైద్య కేంద్రం వద్ద హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని డాక్టర్ యశస్వి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఎన్ ప్రశాంతి,డాక్టర్ యశస్వి లు మాట్లాడుతూ 14 ఏళ్ల వయసు ఉన్న బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రాకుండా పూర్తి రక్షణ ఇస్తుందన్నారు. బాలికల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ పదివేలు ఉన్న ఈ వ్యాక్సిన్ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి ఉచితంగా అందజేస్తున్నాయన్నారు. బాలికలు అందరూ నిర్భయంగా ఏ అనుమానాలకు తావు లేకుండా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో వైద్యులు కే సుబ్బరాజు, ఐ ప్రభాకర్, అరుణ, ప్రత్యూష, నీలవేణి, హెల్త్ సూపర్వైజర్ రామిశెట్టి రాంబాబు,జువ్వల రాజా కూటమి నాయకులు రీసు సత్తిబాబు,కొండల అప్పారావు,లొండ బాబు, కోరుకొండ శ్రీను, రమణ,రాళ్ళ సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు..ప్రాజెక్టుల సి ఎస్ ఆర్, నిధులుతో అభివృద్ధి






సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

**ముత్తుకూరు,ఫిబ్రవరి11(ప్రజా జ్యోతి)** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు , పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం చేస్తున్నామనిసర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణం నందు ఎస్ ఇ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సిఎస్ఆర్ నిధుల ద్వారా అందజేయబడిన సైకిల్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి నిర్వహించారు. మండలంలోని ఆరు జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన 8, 9,తరగతుల విద్యార్థులకు 351 మంది బాలికలకు సైకిళ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం 3132 కిలోమీటర్ల పాదయాత్ర స్ఫూర్తితో,ఇదే సంఖ్యలో నియోజకవర్గంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బాలికలకు సైకిళ్లు పంపిణీ చేసే బాధ్యతను ప్రాజెక్టు ద్వారా చేపట్టినట్లు ఆయన తెలిపారు.యువగళం సంకల్పానికి ఎస్ ఈ ఐ ఎల్ కంపెనీ సాయం మరింత తోడైందని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు, మంత్రి నారా లోకేష్ బాబు విద్యారంగంలో సమూల మార్పులు చేస్తూ విద్యార్థులకు తగిన మౌలిక వసతులు కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ యాజ మాన్యం 18 41 హీరో సైకిల్లు సిఎస్ఆర్ నిధులతో అం దించడం జరిగిందని ఆయన కొనియాడారు, మరో 1300 సైకిళ్లను కూడా ఏప్రిల్ నెలాఖరు నాటికి సమకూర్చుకొని బాలి కలకు అందించడం జరుగుతుందని శాసనసభ్యులు సోమిరెడ్డి అన్నారు. పరిశ్రమల యాజమాన్యాలు తమ ఆదాయ మార్గాల్లో రెండు శాతం అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలియజేశారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి కృష్ణపట్నం పోర్ట్ ఆదాని ఫౌండేషన్ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ముత్తుకూరు కృష్ణపట్నం గ్రామాలను దత్తతు తీసుకుని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు, ఏడు కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో ముత్తుకూరు మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్ ను మోడల్ హై స్కూల్ గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు, యువగళం స్ఫూర్తితో విద్యార్థులకు అందించిన సైకిళ్లు సకాలంలో పాఠశాలకు చేరుకునేందుకు వీలుగా ఉంటుందని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆకాంక్షించారు, అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర స్ఫూర్తితో విద్యార్థులకు సైకిళు ళ్ల పంపిణీ చేయడంలో కృష్ణపట్నం పోర్ట్ ఎస్ ఈ ఐఎల్ ఎనర్జీ లిమిటెడ్ భాగస్వామ్యం హర్షనీయమని కొనియాడారు. సారా ఉద్యమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మరువ లేని పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. రాజకీయాల్లో సొంత ఆస్తులు అమ్ముకున్న కుటుంబం సోమిరెడ్డిది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, బ్రహ్మదేవుని టిడిపి నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ, కృష్ణపట్నం గ్రామం టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అటవీ శాఖను ఆటాడిస్తున్న పెద్దపులి..





## -- మళ్ళీ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలో పెద్దపులి ప్రత్యక్షం..

**కాకినాడ జిల్లా మార్చి 11( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** గత కొంతకాలంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం, పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం, ఏలేశ్వరం మండలం ఏలేరు పరివాహక ప్రాంతంలో సంచరిస్తున్న పులి బుధవారం నాటికి కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోకి ప్రవేశించిందని ఏలేశ్వరం ఫారెస్ట్ రేంజ్ అధికారులు తెలిపారు.ప్రత్తిపాడు మండలం దారపల్లి అటవీ ప్రాంతం పరిసరాల్లో అటవీ అధికారులు పెద్దపులిని గుర్తించారు. అది ప్రత్తిపాడు, శంఖవరం మండలాల్లో సంచరిస్తుందా, లేదా అనకాపల్లి జిల్లా వైపు వెళ్తుందా అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. పులి కదలికలపై శాటిలైట్ ట్యాగ్ ద్వారా అటవీ నిపుణుల బృందాలు నిఘా పెట్టాయి. ప్రత్తిపాడు మండలంలోకి పులి ప్రవేశించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. సమీప ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిం చడంతో పాటు సమీప గ్రామాల్లో టామ్ టామ్ వేయించారు. అలాగే సమీప గిరిజన గ్రామాలు ప్రజలు పశువులను అటవీ ప్రాంతానికి తీసుకెళ్లద్దని తెలిపారు.పులి సం చారాన్ని గుర్తించేందుకు అటవీ శాఖ అధికారులు డ్రోన్ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిఘా కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం పులి అటవీ ప్రాంతంలోనే సురక్షితంగా ఉందని అధికారులు తెలిపారు. దిగువ ప్రాంతాల్లో పశువులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అప్రమత్తం చేస్తున్నారు.ప్రత్తిపాడు తాసిల్దార్ సూర్యప్రభ, సీఐ బి. సూర్య అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం, ఏలేశ్వరం రేంజ్ అటువిశాఖ అధికారి దుర్గా రాంప్రసాద్ సమన్వయంతో చర్యలు చేపడుతున్నారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది, పోలీస్, అటవీ అధికారులు కలిసి పరిసర గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రత్తిపాడు మండలంలోని పెద్దిపాలెం, కిత్తమూరిపేట,కె.మిర్తి వాడ,ఈ.గోకవరం, కొండపల్లి, బురదకోట, బాపన్నదొర, ఉలిగోగుల, మెట్టుచింత, ధారపల్లి గిరిజన గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే దారపల్లి వాటర్ ఫాల్స్ వద్దకు పర్యాటకులకు అనుమతి లేకుండా ఆ ప్రాంతాన్ని అధికారులు తమ స్వాధీనంలో ఉంచుకున్నారు.

# డంపింగ్ యార్డును పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ :** డంపింగ్ యార్డ్ వల్ల కరీంనగర్ పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయిన మంత్రి పొన్నం ప్రభాకర్.కరీంనగర్ పట్టణ ప్రజల ఇబ్బందులు పడుతున్న దృశ్య చొప్పదండి సభలో కరీంనగర్ డంపింగ్ యార్డు తరలిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కరీంనగర్ డంపింగ్ యార్డు శాశ్వతంగా తరలించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డంపింగ్ యార్డు ద్వారా ఆ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులు స్వయంగా అక్కడకి వెళ్లి పర్యటించి తెలియజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కమిషనర్ ప్రఫుల్ దేశాయి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్పొరేటర్ అంజన్ కుమార్, పలువురు కార్పొరేటర్లు,ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.పెద్ద నగరాల్లో చెత్త సేకరణ వ్యర్థాల తరలింపు సమస్యగా మారింది.గతంలో కేంద్ర మంత్రి కట్టర్ కరీంనగర్ కి వచ్చినప్పుడు కరీంనగర్ ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉన్నటువంటి అనారోగ్యాలకు కారణం అవుతున్న డంపింగ్ యార్డ్ తరలించాలని విజ్ఞప్తి చేశాం.ఇటీవల ముఖ్యమంత్రి చొప్పదండి వచ్చినప్పుడు కరీంనగర్ డంపింగ్ యార్డ్ సమస్య స్థానిక జిల్లా నేతలము ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సభా వేదిక మీద నుండి కరీంనగర్ ప్రజలను ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న డంపింగ్ యార్డ్ తరలిస్తామని హామీ ఇచ్చారు.కరీంనగర్ నుండి తరలించిన డంపింగ్ యార్డ్ వరంగల్ కరీంనగర్ మధ్యలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.డంపింగ్ యార్డ్ మేనేజ్మెంట్ విషయంలో ఇబ్బందులు లేకుండా రెండు నగరాల మధ్య ఎవరికి ఇబ్బందులు లేకుండా ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తాం.



శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం కమిషనర్ కార్పొరేటర్లు కలిసి డంపింగ్ యార్డ్ ను పరిశీలించడం జరిగింది.కరీంనగర్ స్మార్ట్ సిటీ లో వెస్ట్ మేనేజ్మెంట్ కి సంబంధించి సరైన చర్యలు తీసుకోలేక పోయారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన డంపింగ్ యార్డ్ ను పరిశీలించడం జరిగింది.ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డ్ తరలింపులో డైలీ వచ్చే వెస్ట్ మేనేజ్మెంట్. ఇప్పటికే స్టోర్ అయిన వేస్ట్ మేనేజ్మెంట్ ఎలా తరలించాలని దానిపై ఒక విధానాన్ని తీసుకుంటాం.ఒక స్వచ్ఛంద సంస్థ చెత్త తరలించడానికి ముందుకు వస్తున్నారుముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ప్రజాప్రతినిధులను అధికారుల బాధ్యత తీసుకున్నాం. డంపింగ్ యార్డ్ వల్ల కరీంనగర్ ప్రజల శ్వాసకోస ఇబ్బందులతో పాటు, అనేక వ్యాధులు సంభవిస్తున్నాయి40 సంవత్సరాలుగా పేరుకుపోయిన డంపింగ్ యార్డ్ ను ఇప్పటికిప్పుడు తరలించేందుకు ఒక రోజులో అయ్యేది కాదు, సంవత్సరంలోపు పూర్తి స్థాయిలో తరలిస్తాం.రాజకీయాలకతీతంగా అధికారంలో ఉన్న పార్టీ ప్రజా ప్రతినిధులుగా ముఖ్యమంత్రి హామీ మేరకు డంపింగ్ యార్డ్ తరలింపుకు చొరవ తీసుకుంటాండంపింగ్ యార్డ్ తరలించే ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తుంది.

# ఈనెల 22 న ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని ప్రారంభించనున్నసీఎం రేవంత్ రెడ్డి

**హుస్నాబాద్ :** ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని ఈనెల 22 న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారుహుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వ్యవసాయ యాంత్రికీకరణ పథకంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాలకు చెందిన 38 మంది రైతులకు 53 లక్షల 80 వేల రూపాయల విలువైన 36 రోటోవేటర్లు,2 స్ట్రాబెలర్స్ గడ్డిని కట్టకట్టే యంత్రాలు, వ్యవసాయ పరికరాలను 50% సబ్సిడీతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. రైతులకు శ్రమను తగ్గించి అధిక దిగుబడులను సాధించేందుకు అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా వ్యవసాయ పనిముట్లను తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈనెల 22 న నంగునూరు మండలం నర్మెట్టలో నూతనగా నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని..ఈ సందర్భంగా మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహించి వ్యవసాయ పనిముట్లను ప్రదర్శించడం జరుగుతుందని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. రెండు, మూడు రోజుల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి సీఎం పర్యటన కోసం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలిస్తామని తెలిపారు. వ్యవసాయంలో క్షేత్రస్థాయిలో అధికంగా ఉపయోగపడే చిన్నచిన్న పరికరాలను గతంలో రైతులకు అందించలేదని ఇప్పుడు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ కాంపోనెంట్ కింద ఇంకా వ్యవసాయ పరికరాలను అందించేందుకు వీలుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు రైతులను యాత్రికరణలో భాగంగా వ్యవసాయ పరికరాలను తీసుకునేందుకు ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్, వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# రైతు సేవా కేంద్రాలలో నోటీసు బోర్డు మీద ఈ- పంట బుకింగ్ జాబితా వివరాలు వెల్లడి



**(నార్పల, ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 11) :** అనంతపురం జిల్లా నార్పల మండలంలోని రబీ కాలం 2025--26 సీజన్‌కు సంబంధించి ఈ-పంట నమోదు చేసిన రైతుల జాబితాను సంబంధిత రైతు సేవా కేంద్రాలలో ప్రకటించడం జరిగినది. కాబట్టి నమోదు చేసిన ప్రతి రైతు తన పంట నమోదు అయ్యిందో లేదో ఒకసారి తప్పనిసరిగా పరిశీలించుకోవలెను.ఏదైనా రైతు పేరు లేదా పంట వివరాలు నమోదు కాలేదని గమనించిన పక్షంలో, వెంటనే సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేయవలెను.అదే విధంగా, ఈ-పంట నమోదు ప్రక్రియకు సంబంధించి ప్రతి రైతు సేవా కేంద్ర పరిధిలో సోషల్ ఆడిట్ కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించబడుతున్నాయి.కాబట్టి రైతులు ఆయా గ్రామసభలకు హాజరై,ఈ-పంట నమోదు వివరాలను ధృవీకరించుకోవాలిఏవైనా సందేహాలు / తప్పులు ఉన్నచో వెంటనే తెలియజేయాలి.అవసరమైతే సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలి.రైతులు అందరూ సహకరించి ఈ-పంట నమోదు ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయవలసిందిగా కోరడమైనదని మండల వ్యవసాయ అధికారి చన్న వీరాస్వామి పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

# పోలీసుల హెచ్చరికలను లెక్కచేయని వ్యక్తి జైలుకు



**బాపట్ల మార్చి 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. బైండోవర్ బాండ్ నిబంధనలను ఉల్లంఘించిన వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన కంప వంశీ అలియాస్ బాబును పోలీసులు అరెస్ట్ చేసి 30 రోజుల రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం, వంశీపై గతంలో పలు కేసులు నమోదవడంతో అతనిని బిఎన్ఎస్ఎస్ -2023 చట్టం సెక్షన్ 141 కింద సత్ప్రవర్తన బాండ్‌పై ఉంచారు. అయినప్పటికీ తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటంతో బాపట్ల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అతనికి రెండు లక్షల రూపాయల జరిమానా చెల్లించాలని నోటీసులు జారీ చేశారు. అయితే ఆదేశాలను పట్టించుకోకపోవడంతో మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజ్ నిందితుడిని అరెస్ట్ చేసి బాపట్ల సబ్ జైలుకు రిమాండ్‌కు తరలించారు.జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై నిరంతరం నిఘా కొనసాగుతుందని ఎస్పీ తెలిపారు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భారీ జరిమానాలు విధించడం లేదా రిమాండ్‌కు పంపడం జరుగుతుందని చెప్పారు. అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ కూడా విధిస్తామని హెచ్చరించారు.ప్రజలు కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 112 కు సమాచారం ఇవ్వవచ్చని ఎస్పీ తెలిపారు.


# కంబదూరు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..



**కంబదూరు మార్చి11(ప్రజా జ్యోతి) న్యూస్ :** కంబదూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 2026 2027వ విద్యా సంవత్సరానికి 6వ తరగతికి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం నకు రేపటి నుంచి (మార్చి 12 నుంచి ఏప్రిల్ 12 వరకు) ఆన్లైన్ నందు దరఖాస్తులను సమర్పించుకోవచ్చని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రూప బుధవారం మీడియాకు తెలిపారు..అదేవిధంగా 7వ,8వ,9వ ,10 వ తరగతులతో పాటు ఇంటర్ ద్వితీయ సంవత్సరం వంటి కోర్సు లలో ఖాళీ గా ఉన్న సీట్లకు కూడా ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఆన్లైన్ నందు వచ్చిన దరఖాస్తులను ఏప్రిల్ 13 నుంచి 17 వరకు పరిశీలిస్తామని ఆమె చెప్పారు ..బడి బయట ఉన్న పిల్లలకు, అనాథ విద్యార్థిని లకు, పేద వారి పిల్లలకు ప్రాధాన్యత ప్రకారం, ప్రభుత్వ నిబంధలను అనుసరించి భర్తీ చేస్తామని ఆమె ప్రకటించిన ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సదవకాశాన్ని విద్యార్థిని ల తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె మండల ప్రజలను కోరారు.

# గుంతకల్లు ఇంటి నుంచి వెళ్లిపోయిన మహిళ

## కంప్లైంట్ చేసిన యువతి తండ్రి



**గుంతకల్లు మార్చి 11 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో ఓ మహిళ అదృశ్యమైన ఘటన కుటుంబ సభ్యులను కలవరపెడుతోంది. పట్టణం లోని ఆర్డిఓ కార్యాలయం సమీప ప్రాంతంలో నివసిస్తున్న రైల్వే శాఖకు చెందిన పదవీ విరమణ పొందిన టిటి ఇన్స్పెక్టర్ వై. వివేకానంద కుమార్తె రాధాకుమారి కనిపించక పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, రాధాకుమారి (40) ఫిబ్రవరి 18వ తేదీ సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి అనంత రం తిరిగి ఇంటికి రాలేదు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువు లు, పరిచయస్తుల వద్ద వెతికి నా ఎలాంటి సమాచారం లభిం చలేదు. దీంతో వారు కసాపు రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసు లు కేసు నమోదు చేసి మహిళ ఆచూకీ కోసం విచారణ ప్రారంభించారు. ఇదిలా ఉండగా రాధాకుమారి తల్లి నాగమణి ఐదు సంవత్సరాల క్రితం మరణించగా, ప్రస్తుతం ఆమె కనిపించకపోవడం కుటుంబ సభ్యులను మరింత కలవరపెడు తోంది. రాధాకు మారి గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజే యాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. సమాచారం ఉన్న వారు కసాపురం ఎస్.ఐ టి.పి వెంకటస్వామిని 9440901865, 7780737159 నంబర్లలో సంప్రదించవచ్చని పోలీసులు తెలిపారు. అలాగే సమీప పోలీస్ స్టేషన్‌కు కూడా సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మహిళ ఆచూకీ కోసం అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నా మని పోలీసులు వెల్లడించారు.



# వైష్ణవి చైతన్య కోలీవుడ్ ఎంట్రీ

టాలీవుడ్ సెన్సేషనల్ బ్యూటీ వైష్ణవి చైతన్య తన కెరీర్‌లో మరో బిగ్ స్టెప్ వేసింది. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ప్రయాణాన్ని మొదలుపెట్టి, 'బేబీ' సినిమాతో ఒక్కసారిగా టాలీవుడ్‌ను ఊపేసిన ఈ భామ, ఇప్పుడు కోలీవుడ్‌లో పాగా వేసేందుకు సిద్ధమైంది. తెలుగులో వరుస అవకాశాలతో దూసుకుపోతున్న వైష్ణవి, ఇప్పుడు ఏకంగా తమిళ స్టార్ హీరో ఆర్య సరసన నటించే బంపర్ ఆఫర్ కొట్టేసింది. తమిళ స్టార్ హీరో ఆర్య కెరీర్‌లో 40వ మైలురాయిగా తెరకెక్కుతున్న 'ఆర్య-40' చిత్రంలో వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా చాన్స్ దక్కించుకుంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచింది. కేవలం ఆఫర్ దక్కించుకోవడమే కాదు, ఆ సినిమా కోసం అప్పుడే కష్టపడటం కూడా మొదలుపెట్టింది. జిమ్‌లో హీరో ఆర్యతో కలిసి వర్కవుట్స్ చేస్తున్న ఫోటోను షేర్ చేస్తూ, "ఆర్య-40 లోడింగ్.. పని జరుగుతోంది" అంటూ క్యాప్షన్ ఇచ్చింది. తెలుగులో ఫుల్ ఫేమ్ రాబట్టుకున్న వైష్ణవి ఇప్పుడు పక్క రాష్ట్రం తమిళనాడులో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. ఆర్య వంటి మాస్ ఫాలోయింగ్ ఉన్న హీరోతో జోడీ కట్టడం వైష్ణవి కెరీర్‌కు పెద్ద ప్లస్ పాయింట్ అవుతుందని అభిమానులు భావిస్తున్నారు. వైష్ణవి షేర్ చేసిన జిమ్ ఫోటో ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. "తెలుగులో ఎలాగైతే స్టార్‌గా ఎదిగావో, తమిళ ఇండస్ట్రీలో కూడా నెంబర్ వన్ ప్లేస్‌కు చేరుకోవాలి" అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు మాత్రం ఫన్నీ మీమ్స్ షేర్ చేస్తూ నెట్టింట రచ్చ చేస్తున్నారు. మొత్తానికి వైష్ణవి చైతన్య తన క్రేజ్‌ను కోలీవుడ్ వరకు విస్తరించడం చూస్తుంటే, త్వరలోనే ఆమె సౌత్ ఇండియాలోనే బిజీ హీరోయిన్ అయ్యేలా కనిపిస్తోంది.




# మధుబాల బయోపిక్‌లో అనీత్ పడ్డా!

'సైయారా' చిత్రం బ్లాక్ బస్టర్ విజయంతో బాలీవుడ్‌లో ఒక్కసారిగా క్రేజీ బ్యూటీగా మారిపోయింది అనీత్ పడ్డా. అందం, నటనతో యూత్‌ను సైతం మెస్మరైజ్ చేస్తున్న ఈ అమ్మడు వరుస ఆఫర్లు అందుకున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే ఓ స్టార్ నటి బయోపిక్‌లో నటించబోతున్నట్లు టాక్. దివంగత నటి మధుబాల బయోపిక్ తెరకెక్కబోతున్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. మొన్నటి వరకు ఈ బయోపిక్‌లో కియారా అద్వానీ నటిస్తున్నట్లు వార్తలు రాగా.. ఆమె నటించడం లేదని టీమ్ క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు ఈ బయోపిక్ క్రేజీ బ్యూటీ అనీత్ పడ్డా దగ్గరకు వెళ్లగా ఆమె ఓకే చెప్పిందట. అంతే కాకుండా.. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే అనీత్ పడ్డా సైన్ కూడా చేసినట్లు బాలీవుడ్ మీడియా వర్గాల నుంచి సమాచారం. దీనికి సంబంధించి ఇతర వివరాలను గోప్యంగా ఉంచినట్లు తెలుస్తుండగా.. చిత్రీకరణ త్వరలో ప్రారంభమవుతుంది. తుది తారాగణాన్ని త్వరలో వెల్లడిస్తామని కూడా సమాచారం.

## సమ్మర్ స్పెషల్‌గా 'దీవాన'


శుభం సినిమాతో సక్సెస్ అందుకున్న యంగ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'దీవాన'. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి రూపొందిస్తుండగా.. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ గీతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. సమ్మర్‌లో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు అనౌన్స్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇక ఫస్ట్ లుక్ నుంచే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఈ చిత్రం నుంచి ఇటీవల వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేసిన స్టోరీ పోస్టర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఇంటెన్స్ లవ్ స్టోరీగా వస్తున్న 'దీవాన' హర్షిత్ రెడ్డి కెరీర్‌లో మరో గుర్తుండిపోయే సినిమా కానుందని హామీ ఇస్తున్నారు టీమ్. కాగా.. ఈ చిత్రాన్ని అర్హా మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్‌పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు.




# ఆమిర్ ఖాన్ తనయుడితో సాయి పల్లవి రొమాన్స్.. 'ఏక్ దిన్' ట్రైలర్ విడుదల

బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ మరియు సౌత్ సెన్సేషన్ సాయి పల్లవి జంటగా నటించిన క్రేజీ చిత్రం 'ఏక్ దిన్'. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. హీరోయిన్ కేవలం ఒకే ఒక రోజు హీరోతో ప్రేమలో గడపాలనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం ద్వారా సాయి పల్లవి హిందీ తెరకు పరిచయం కాబోతోంది. రామ్ సంపత్ సంగీతం, అరిజిత్ సింగ్ గాత్రం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 1, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది






## ఎవరు అడ్డుపడినా చంపేస్తా.. ఆసక్తికరంగా 'వదలా' గ్లింప్స్!

జగపతి బాబు, లయ, హృతిక ప్రధానపాత్రల్లో నటించిన తాజా చిత్రం 'వదలా'. ఆకెళ్ల వి. కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి తమ్మారెడ్డి భరద్వాజ్, కిశోర్ నాయుడు నిర్మాతలుగా వ్యవహరించారు. తాజాగా ఈ మూవీ గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'నీ ఫ్యామిలీ నుంచి నేను ఒకరిని తీసేసుకుంటా.. ఎవరు అడ్డుపడినా చంపేస్తా' అంటూ ఓ లేడీ బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లుగా గ్లింప్స్‌లో చూపించారు. మరి ఆ లేడి ఎవరు? ఎవరిని, ఎందుకు బ్లాక్ మెయిల్ చేస్తుంది అనేది తెలియాలంటే సినిమా చూల్సిందే. మొత్తంగా ఒక వ్యక్తి చుట్టూ తిరిగే కథగా ఇది రూపొందినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతుంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,